# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి


సంపుటి : 12 | సంచిక : 6 | మే 2023 | వెల : రూ.5/-







**కలం కార్మికుడు శ్రీకాంత్ ఆత్మహత్య**







ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ ఫెడరేషన్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు



కర్నూలు జిల్లాలో యువగళం పాదయాత్ర సాగిస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు
జర్నలిస్టుల సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేసిన ఆదని ఫెడరేషన్ ప్రతినిధులు



ఏపిబిజెఏ మీడియా డైరీని కాకినాడలో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాతో బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టులు




కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గ కమిటీకి ఎన్నికైన నాయకులతో ఉపాధ్యక్షులు వి.నవీన్‌రాజ్

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12 మే 2023 సంచిక: 6**


## లోపలి పేజీల్లో...


గృహవసతికి కర్నూలు .............. 5

తెగిపడ్డ ఆ శిరస్సు చెప్పిన రహస్యం మేడే ........... 7

కలం కార్మికుడు శ్రీకాంత్ ఆత్మహత్య ................................ 19

అక్రిడిటేషన్ల జీవో ......................... 11

అగ్రి జర్నలిస్ట్ గోపీచంద్‌కు ఉగాది పురస్కారం .......................... 26

జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలి ....................... 28

జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ ధ్యేయం.................................. 29

చరిత్రలో చెరపరానిది జర్నలిజం పాత్ర ............................ 31

కార్మిక మంత్రికి ఫెడరేషన్ వినతి ...... 32

ఢిల్లీ వీధుల్లో కదం తొక్కిన ఎపిడబ్ల్యుజెఎఫ్ ....... 34

ప్రెస్ అకాడెమీ ఆధ్వర్యంలో డిప్లొమా కోర్సు .......... 35



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P. Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.



**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494



RNI No. APMUL/2009/37690



# మీడియా కమిషన్ ఏర్పాటు తప్పదు

మరో కలం కార్మికుడు శ్రీకాంత్ బలవన్మరణం పాలయ్యాడు. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విధినిర్వహణకు కొందరు ఆటంకం కలిగిస్తున్న కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులకు పంపిన లేఖలో పేర్కొన్నాడు. ఈ మరణం మరో హెచ్చరికగా భావించాలి. ఇటీవలకాలంలో వృత్తిపరమైన వత్తిడులకు బదులుగా ఇతర పనులు ప్రత్యేకించి మీడియా సంస్థల కోసం ప్రకటనలు సేకరించడం, పత్రికల సర్క్యులేషన్ పెంచే పనులు చూడడం, ప్రతియేటా క్యాలండర్ లేదా డైరీ ప్రచురణకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రకటనలు సేకరించే స్థితి విలేకరులు ఎదుర్కొంటున్నారు. ఒకటి, రెండు యాజమాన్యాలు మినహా మిగిలిన వారందరిదీ అదే బాణి. బ్రాడ్‌కాస్ట్ మీడియా కూడా భిన్నంగా లేదు. కార్మిక చట్టాలు కనుమరుగై ఎంతమాత్రం రక్షణ లేని కాలంలో పనిచేయాల్సి వస్తోంది. మీడియా ప్రత్యేకమైన వృత్తి అని, మిగిలిన వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలతో సరిపోల్చడానికి వీల్లేనిదని సుప్రీంకోర్టు జస్టిస్ మజీతియా వేతన సిఫారసుల అమలు కేసు సందర్భంలో స్పష్టం చేసింది. కాని కేంద్ర ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకోకుండా జర్నలిస్టుల కోసం ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955ను, వేతన నిర్ధారణ చట్టం 1958ని మిగిలిన కార్మిక చట్టాలతో పాటు రద్దు చేసింది. పెరిగిన మీడియా విస్తృతిని దృష్టిలో పెట్టుకుని మరింత మెరుగైన పని పరిస్థితులు కల్పించేందుకు ప్రయత్నించాల్సింది పోయి జర్నలిస్టులపై మరింత పనిభారం పెరిగింది. వార్తాసేకరణతో పాటు ఇతర పనులు చేయాల్సిన స్థితి ఏర్పడింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసే ప్రయత్నం జరగాలి. అందుకు వీలుగా మీడియా కమిషన్‌ను నియమించాలి. కార్పొరేట్ల చేతుల్లో పనిముట్టుగా మారడం ద్వారా మీడియా ప్రజా ప్రయోజనాన్ని కాంక్షించడం కన్నా ఆయా యాజమాన్య కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నది. ఆ ధోరణికి చెల్లుచీటి రాసి ప్రజాపక్షం వహించి సమాజ పురోభివృద్ధి దిశగా సాగేందుకు వీలైన పరిస్థితులు నెలకొనేందుకు పోరు సాగించేందుకు సంసిద్ధం కావాలి. అందుకు వీలుగా మీడియాలో పనిచేసే జర్నలిస్టు, నాన్‌జర్నలిస్టుల మధ్య సయోధ్య కుదిరి ఒక్కటిగా ముందుకు సాగాలి.



# అక్రిడిటేషన్ కమిటీలలో ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలి

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ మంజూరు చేసే అక్రిడిటేషన్ కమిటీలలో ఎపిడబ్ల్యుజెఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ రాజ్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఇచ్చేందుకు జారీ చేసిన జీవోలో యూనియన్లకు ప్రాతినిధ్య లేకుండా చేయడాన్ని నిరసిస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌కు జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నవీన్ రాజు మాట్లాడుతూ గతంలో జర్నలిస్ట సంఘాలకు అక్రిడిటేషన్ కమిటీలలో ప్రాధాన్యత ఉండేదని ప్రస్తుత ప్రభుత్వం జీవోను మార్పు చేయడం సరైనది కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రభుత్వాలు కమిటీలలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓను తక్షణ రద్దుచేసి యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పిస్తూ కొత్త జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు షేక్ మున్నీ, వి. నానాజీ, వి శ్రీనివాసరావు, త్రినాథ్, గోపి, ముమ్మిడి లక్ష్మణ్, రాము, కరుణాకర్, సుబ్బారావు, హరి, అనిల్, కొండ, తదితరులు పాల్గొన్నారు.



ఎపిబిజెఎ మీడియా డైరీని కాకినాడలో ఆవిష్కరించిన మాజీమంత్రి కన్నబాబుతో ఫెడరేషన్ ప్రతినిధులు

# గృహవసతికి కర్నూలు జర్నలిస్టుల అలుపెరగని పోరు

- బి.గోరంట్లప్ప



కర్నూలు నగర శివార్లలోని దిన్నెదేవరపాడు గ్రామపరిధిలో జగన్నాథగట్టుపై జర్నలిస్ట్‌లకు కేటాయించిన ఇళ్లస్థలాల రక్షణ కోసం కర్నూలు జర్నలిస్ట్‌లు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఎం కృపావరం అధ్యక్షునిగా 2005లో ది కర్నూలు డిస్ట్రిక్ట్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ రిజస్టర్ అయ్యింది. ఎం కృపావరం ఎపి జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులుగా వుండటంతో ఇతర సంఘాలకు చెందిన వారు మొదట్లోనే కొన్ని అడ్డంకులు సృష్టించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి గోరంట్లప్ప మరికొందరు కలిసి అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు కృషి చేశారు. అప్పటి జిల్లా కలెక్టర్ దానకిశోర్ దగ్గరకు పలుదఫాలుగా వెళ్లి ఎట్టకేలకు ఇళ్ల స్థలాల సమస్యను ఒక కొలిక్కితీసుకురావడం జరిగింది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ది కర్నూలు డిస్ట్రిక్ట్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి మార్కెట్ విలువతో 15.44 ఎకరాలను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వానికి రూ 65లక్షలు చెల్లించి కర్నూలు నగరంలోని దాదాపు 260మంది జర్నలిస్ట్‌లు సొసైటి నుండి ప్లాట్‌లను రిజస్టర్ చేసుకున్నారు. జర్నలిస్ట్‌లకు కేటాయించిన ఆ స్థలాన్ని కొంతమంది కబ్జాచేసేందుకు ప్రయత్నించగా జర్నలిస్ట్‌లు తిరగబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎం కృపావరం, సొసైటి డైరక్టర్‌లు హరినాథ్‌రెడ్డి, బి గోరంట్లప్ప, సాయికుమార్‌నాయుడు, మదుసుధాకర్ తదితరులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్‌లో కబ్జాదారులు, జర్నలిస్ట్‌లు పరస్పరం కేసులు పెట్టుకున్నారు. పోలీసులు రికార్డులను పరిశీలించి కబ్జాలను తొలగించడంతో జర్నలిస్ట్‌లకు ప్లాట్‌ల కేటాయింపు సులభతరం అయ్యింది. ఆ తర్వాత కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి రామస్వామి జగన్నాథగట్టుపైకి వచ్చి జర్నలిస్ట్‌లకు స్థలాలను అప్పజెప్పారు. టౌన్ ప్లానింగ్ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపే క్రమంలో కొంతమంది ఎపియుడబ్ల్యుజె నాయకులు జగన్నాథగట్టు ప్లాట్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని అధికారులకు ఫిర్యాదులు చేయడం మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో పాటు రాష్ట్ర గవర్నర్‌కు, లోకాయుక్తకు, సిఐడికి జగన్నాథగట్టు జర్నలిస్ట్ ప్లాట్‌లలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు చేశారు. ఎపియుడబ్ల్యుజె ఫిర్యాదుతో సొసైటి అధ్యక్షులు, డైరక్టర్‌లపై సిఐడి కేసులు నమోదు చేసింది. అలాగే అదే ఎపియుడబ్ల్యుజె నాయకత్వం అనిత అనే అమెతో తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఎం కృపావరం, బి గోరంట్లప్ప, టి మద్దిలేటి, రవికుమార్‌లపై మరో కేసును పెట్టించారు. ఎం కృపావరం, బి గోరంట్లప్ప హైకోర్టుకు వెళ్లి కేసుపై స్టే తీసుకువచ్చారు. ఈ రెండు కేసులతో సొసైటి చాలా కాలంగా ఇబ్బంది పడింది. ఈ నేపథ్యంలో సిఐడి ఈ కేసును సిసిఎస్‌కు బదిలీ చేసింది. ఎం కృపావరం, డి హుస్సేన్, బి. గోరంట్లప్ప, హరినాథ్‌రెడ్డిలు దాదాపు రెండేళ్లపాటు సిసిఎస్ పోలీసుల విచారణకు హాజరై రికార్డులన్ని చూపడంతో సొసైటిమీద




వున్న కేసును కొట్టివేయడం జరిగింది. జగన్నాథగట్టుపై మౌలికసదుపాయాలు కల్పించాలని ఓ వైపు ప్రభుత్వం కోరుతుంటే జిల్లా కలెక్టర్ జగన్నాథగట్టుపై జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ విలువ చెల్లించి ప్రభుత్వంనుండి కొనుగోలు చేసిన స్థలాన్ని ఎలా రద్దు చేస్తారని జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. సొసైటి ప్రధానకార్యదర్శి ఎస్‌కె మహేష్, డైరక్టర్లు హరినాథ్‌రెడ్డి, సాయికుమార్‌నాయుడు, మధుసుధాకర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి మద్దిలేటి, జిల్లా అధ్యక్షులు కెబి శ్రీనివాసులు, నాయకులు చిన్న రామాంజనేయులు, కె నాగేంద్ర, చంద్రమోహన్, ఎపిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రామకృష్ణ సీనియర్ జర్నలిస్టులు ఎన్ వెంకటసుబ్బయ్య, కె సత్యనారాయణగుప్త, శ్రీనివాసగౌడ్ తదితరులు కలెక్టర్ చాంబర్ ముందు బైటాయించి నిరసన తెలిపారు. దీంతో వాస్తవాలు తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు జర్నలిస్టులతో



చర్చలు జరిపి రద్దు చేయాలనే ఉత్తర్వులను రద్దు చేశారు. జర్నలిస్ట్ స్థలాల రక్షణకోసం ఒకవైపు ఆందోళన జరుగుతుంటే ఎర్రమట్టి మాఫియా జర్నలిస్టుల స్థలాల్లో అక్రమంగా తవ్వకాలు చేపట్టారు.10నుండి 12 అడుగల మేర దాదాపు 100ప్లాట్‌లలో తవ్వకాలు జరిపి సర్వే నెంబర్ రాళ్లను తొలగించారు. ఈ అంశంపై కూడా జర్నలిస్ట్ సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాయి. సొసైటి సభ్యులతో పాటు ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిజెఎఫ్, ఎపియుడబ్ల్యుజె, జర్నలిస్ట్ సంఘాల జెఎసిలు ఐక్యంగా ఉద్యమించాయి. జర్నలిస్టుల పోరాటానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్‌దేశాయ్, డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్‌బాబు తదితరులు సంఘీభావం తెలిపారు. జగన్నాథగట్టుపై ఇళ్ల స్థలాల రక్షణ కోసం జర్నలిస్టులు ప్రస్తుతం సంఘాలకు అతీతంగా అందరూ అవిశ్రాంతపోరాటం చేస్తూ కాపాడుకుంటున్నారు.



# తెగిపడ్డ ఆ శిరస్సు చెప్పిన రహస్యం.. మేడే.??

-ఎ.అమరయ్య

'మే' డే.. ఎంతో ఉత్తేజపూరితమైన రోజు..
ఎనిమిది గంటల పని దినం కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజు.




నెత్తుటి జెండాలు ఎగిసిన రోజు..
అటువంటి ముఖ్యమైన రోజు ఇప్పుడు మసకబారుతోంది.
'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ నాడు ప్రవచిస్తే నేడు ఎక్కడికక్కడ రాజీ పడే,సర్దుకు పోయే నయా ఉదారవాద వర్గం తయారైంది.అమర వీరుల త్యాగాల్ని అపహాస్యం చేసే దుస్థితికి తీసుకు వచ్చింది.

అసలింతకీ ఈ మేడే ఏంటీ?
ఉరితీయబడ్డ ఆ శిరస్సులు చెప్పిన రహస్య మేమిటీ?

19వ శతాబ్దం..పారిశ్రామిక విప్లవాల కాలం..
పని గంటల్లేవు.. హక్కుల్లేవ్.. ఉదయాల్లేవ్.
ఉషస్సుల్లేవ్, అమ్మెవరో, అబ్బెవరో పిల్లలకు తెలిసే స్థితి లేదు.24 గంటల్లో 14, 15 గంటల పని. దుర్భరం.. పొద్దున పనికెళ్లిన వాళ్లు ఎప్పుడు తిరిగొస్తారో,అసలు వస్తారో రారో తెలియదు.. వందలు,వేల మంది చచ్చి శవాలవుతారు. దీనికి ముగింపెట్లా? ఎవరు,ఎలా,ఏమి చేయాలి?

**ఆ ఆలోచనే 1884 అక్టోబర్ 7న చికాగో సదస్సు**

సంఘటిత వాణిజ్య వ్యాపార సంస్థల కార్మికసంఘాల సమాఖ్య (ఆ తర్వాత ఇదే అమెరికా కార్మిక సమాఖ్య - ఏఎఫ్ఎల్) ఇందుకు నడుం కట్టింది.8 గంటల పని దినమని నినదించింది. అమెరికా,కెనడా ప్రభుత్వాల కు రెండేండ్ల గడువిచ్చింది.1886 మే 1 నుంచి అమలు చేయాలని అల్టిమేటం ఇచ్చింది.లేకుంటే సమ్మెనని హెచ్చరించింది.ప్రపంచ దేశాల్లోని సోదర కార్మిక సంఘాలకూ ఈ సందేశం పంపింది.అప్పటికే ఆస్ట్రేలియా కార్మికవర్గం-8 గంటల పని,8 గంటల వినోదం,8 గంటల విశ్రాంతి -నినాదాన్ని అందుకుంది. లండన్, ప్యారిస్ వంటి యూరోపియన్ నగరాలు 8 గంటల పని దినం కోసం గొంతెత్తాయి.

1886, ఉదయం 10 గంటలు.. అమెరికా అంతటా సమ్మె.13 వేల సంస్థల మూత.. వీధుల్లో 3 లక్షల మంది కార్మికులు... అంతకంతకూ పెరిగిన సమ్మె హోరు.. 24 గంటల్లో సమ్మె చేస్తున్న కార్మికుల సంఖ్య 4 లక్షలకు చేరింది. కార్మికోద్యమానికి పురిటిగడ్డ చికాగో.. ఆ ఒక్క నగరంలోనే 40 వేల మంది కార్మికులు,భార్యాబిడ్డలతో ర్యాలీ.. బ్యానర్లు, ఎర్రజెండాల రెపరెపలు.. మిన్నంటిన నినాదాలు.. హోరెత్తిన ప్రసంగాలు.. వీధులు మార్మోగాయి. దిక్కులు పిక్కటిల్లాయి.ప్రభుత్వాలు బెంబేలెత్తాయి. పరిశ్రమల యజమానుల గుండెల్లో దడ..తొలి రోజు ముగిసింది.మర్నాటికి ఉధృతి మరింత పెరిగింది. రాత్రికి రాత్రే పాలకుల కుట్రలు, కుయుక్తులు.. ప్రశాంత




ర్యాలీలపై ఉక్కుపాదం మోపేలావ్యూహాలు..

**మే 3..1886..మధ్యాహ్నం..**

కార్మికవర్గం అంతిమ విజయం సాధించే వరకు ప్రతిఘాత శక్తుల్నీ ఎదుర్కోవాల్సిందే కదా.. ఈ వేళ జరిగిందదే. హే మార్కెట్ నుంచి ప్రదర్శన మెక్ కార్మిక్ రీపర్ వర్క్స్ వద్దకు చేరింది. పెట్టుబడిదారులు కన్ను గీటారు.. పోలీసులు బంధూకులు దూశారు.రెచ్చి పోయి కాల్పులు జరిపారు.ఆరుగురు కార్మికులు నేలకొరిగారు.మంది నెత్తుటి మడుగుల్లో గిలగిల లాడారు. ఈ ఘాతుకాన్ని సంఘం నిరసించింది. మర్నాడు ర్యాలీ జరపాలని నిర్ణయించింది.

**మే 4..1886. సాయంత్రం.. రక్తం ఏరులైన రోజు..**

హే మార్కెట్, రాన్‌డాల్ఫ్ స్ట్రీట్ (175 ఎన్.డెస్ ప్లెయిన్స్ స్ట్రీట్) కిక్కిరిసింది. కబడ్దార్..మమ్మల్నే కాల్చి చంపుతారా? కార్మికుల ఆగ్రహావేశాలు, నాయకుల సముదాయింపు.. మీటింగ్ మొదలైంది. ఓ వ్యాగన్‌నే వేదిక చేసుకున్న నాయకులు ప్రసంగాలు చేశారు. చివరి వక్త ఆగస్ట్ స్పైస్ సభను ముగించబోతున్నారు. ఇంతలో కలకలం. లాభాలు తప్ప ఇంకేమీ పట్టని పెట్టుబడిదారులు,పరిశ్రమాధిపతుల కోర్కె నెరవేరింది. ఖాకీలు కయ్యానికి కాలుదువ్వారు. కార్మికులపై విరుచుకు పడ్డారు.లాఠీలతో కుళ్లబొడిచారు.

**తుపాకులతో నెత్తురు కళ్ల జూశారు.**

సరిగ్గా ఆ సమయంలో జనంపై బాంబు.. ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరు విసిరారో తెలియదు.ఒక సార్జెంట్ మృతి.. కార్మికులు, పోలీసుల బాహాబాహీ. ఎందరికి తలలు పగిలాయో, మరెందరి కాళ్ళూ చేతులు తెగిపడ్డాయో లెక్కలేదు.సభాస్థలి రక్తసిక్తం.. యుద్ధ రంగాన్ని మించిన బీభత్సం. ఏడుగురు పోలీసులు, 8 మంది కార్మికులు చచ్చిపోయారు.హే మార్కెట్ ప్రాంతం కార్మికుల రక్తంతో తడిసి ముద్దయింది.చికాగో నగరం స్తంభించింది. యజ మానుల లక్ష్యం నెరవేరింది.15 మంది కార్మిక నేతలపై కేసు నమోదైంది. 8 గంటల పనని అరవడమే నేరమైంది.వీళ్లలో 8 మందిని అరాచక వాదులుగా ముద్ర వేశారు.

అమ్ముడు పోయిన 1886 ఆగస్టులో విచారణ మొదలైంది.జ్యూరీ డబ్బున్న వాళ్లకు చుట్టమైంది. అమెరికా సహా ప్రపంచ దేశాల కార్మికవర్గం ముక్త కంఠంతో ఈ విచారణను నిరసించింది. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా? ఆ 15 మందిలో ఏడుగురికి ఉరిశిక్ష, మిగతా 8 మందికి 15 ఏండ్ల కఠిన కారాగారా శిక్ష.1886 చివర్లో నలుగురు

నాయకులు -పార్సన్స్, స్పైస్, ఫిషర్, ఏంజిల్‌ను -ఉరితీశారు.ఒక నాయకుడు జైల్లోనే నోట్లో పేలుడు పదార్థం ఉంచుకుని పేల్చేసు కున్నాడు.జ్యూరీ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో మిగతా ముగ్గురికి క్షమాభిక్ష పెట్టారు.ఆరేండ్ల తర్వాత విడుదల చేశారు. ఈ ఉరితీతలు ప్రపంచాన్ని కుదిపేశాయి.

### మే డేను ప్రకటించిన రెండో ఇంటర్నేషనల్...

కమ్యూనిస్టులు,లేబర్ పార్టీలు,ఇతర ప్రగతిశీల శక్తులతో ఫస్ట్ ఇంటర్నేషనల్ ఏర్పాటైంది.అది 1876లో రద్దయింది.తిరిగి రెండో ఇంటర్నేషనల్ 1889లో మొదలైంది.ఈ సంస్థ మే-1ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా,మార్చి8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. హే మార్కెట్ అమరవీరుల త్యాగానికి తర్పణాలు పట్టింది. వారి త్యాగాన్ని కీర్తిస్తూ 1890 మే1న ర్యాలీలు జరపాలని పిలుపిస్తే ఒక్క లండన్‌లోనే మూడు లక్షల మందితో ప్రదర్శన జరిగింది. ప్రపంచం నివ్వెర పోయింది. ఆ తర్వాతే కార్మిక వర్గ చరిత్రలో మే డే భాగమైంది. 66 దేశాలు అధికారికంగా, మరి కొన్ని అనధికారిక సెలవు ఇస్తున్నాయి.కానీ,ఎక్కడైతే పోరు ప్రారంభమైందో ఆ దేశమైన అమెరికా మాత్రం ఇప్పటికీ మే డేని గుర్తించలేదు.(సెప్టెంబర్‌లో వచ్చే తొలి శుక్రవారాన్ని అమెరికా లేబర్ డేగా ప్రకటించింది. మే1ని న్యాయ దినోత్సవంగా ప్రకటించింది.)

### హే మార్కెట్ ఇప్పుడెలా ఉందంటే..

2021 మార్చి 9.. మంగళవారం సాయంత్రం 6.40 గంటలు.. వణికిస్తున్న చలి.హోరెత్తుతున్న గాలి.. చికాగోలోని మేడే స్మారక స్థూపాన్ని చూడాలన్న కోర్కె నెరవేరిన రోజు.డౌన్ టౌన్‌లోని 175 ఎన్.డెస్ ప్లెయిన్స్ స్ట్రీట్.కార్మికుల రక్తంతో తడిసిన హేమార్కెట్ ప్రాంతమదే.తలెత్తి చూస్తే తప్ప ఏ బిల్డింగ్ ఎంతుందో చెప్పలేం.పెద్దగా రద్దీ లేదు.అడపా దడపా వచ్చి పోయే వాహనాలు తప్ప..ఆ స్థూపాన్ని చూడడంతోనే - మేడే నేడే పాట చెవుల్లో మార్మోగింది.తెలియ కుండానే పిడికిళ్లు బిగుసుకు పోయాయి.చెయ్యెత్తి జైకొట్టా..జోహార్లు అర్పించా.

### పోరు జరిగిన ప్రాంతంలో స్థూపం ఇలా....

నాడు కార్మిక నాయకులు ఓ వ్యాగన్ ఎక్కి ప్రసంగించారు.దాన్ని స్ఫూర్తితో మేరీ బ్రొగ్గర్ అనే శిల్పి ఈ స్థూపాన్ని తయారు చేశారు.హే మార్కెట్ దాడిని స్ఫురించేలా ఉంటుంది.భావప్రకటనా స్వేచ్ఛ,సభలు జరుపుకునే హక్కు,కార్మికులు సంఘటితమయ్యే స్వేచ్ఛ,8గంటల పనిదిన పోరు,చట్టం,న్యాయం..ఇలా మానవ హక్కుల్లోని ప్రతి కోణాన్నీ ఈ స్థూపం ఆవిష్కరిస్తుంది.ఒక వీరుడు నేటలకొరుగుతుంటే మరో వీరుడు ఆదుకునేలా,కార్మిక శక్తే పునాదిగా నిర్మించిన వేదికపై ముగ్గురు నాయకులు నినదిస్తున్నట్టుగా ఈ చిత్రం ఉంటుంది.

### ఫారెస్ట్ పార్క్‌లో తొలి స్థూపం..

హే మార్కెట్ విషాద ఘట్టం ప్రపంచ వ్యాప్తంగా ఎందరెందర్నో కదిలించింది.ఎవరికెలా తోస్తే అలా నివాళులు అర్పించారు.కొందరు స్మారక చిహ్నాలు వేశారు.మరికొందరు పోస్టర్లు వేశారు.ఇంకొందరు శిల్పాలు చెక్కారు.తనివి తీరని వారు గోడల మీద చిత్రాలు వేశారు.1893లో హే మార్కెట్ అమరవీరుల మాన్యుమెంట్ చికాగో శివార్లలోని ఫారెస్ట్ పార్క్ శ్మశానంలో ఏర్పాటయింది.ఇదే తొలి స్థూపం.'మీరు ఈవేళ మా గొంతునులిమారు సరే.కానీ మా మౌనం విస్ఫోటనంలా వినిపించే రోజొకటి వస్తుంది'అని ఆ స్థూపం శిలాఫలకంపై ఉంటుంది.

### కార్మికుల పోరాట శక్తి ఏమైందీ?చరిత్ర పునరావతమవుతుందట..

ప్రపంచీకరణ,సోషలిస్ట్ పతనం,విభజించు పాలించు తీరు,ధన ప్రవాహం,అవతలి వాళ్లను తొక్కయిన సరే పైకి ఎదగాలనుకునే కెరియరిజం..ఇలా వీటన్నిటి మధ్య పని గంటల ఊసే ఆవిరైంది.చివరకు కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కుకూ కష్టకాలం వచ్చింది.

ఇండియాలో 44 కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోతున్నాయి.ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ పరిశ్రమలు కార్పొరేట్ సంస్థల పరమవుతున్నాయి.అవినీతి, బంధుప్రీతి,ఆశ్రిత పక్షపాతం ఆశ్రిత పెట్టుబడిదారితనం

రాజ్యమేలుతోంది.బి.ఎస్ఎన్ఎల్,ఎల్ఐసీ,ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు,రైల్వే వంటి లాభసాటి సంస్థల్ని ఇప్పటికే అమ్మకానికి పెట్టారు.

వ్యాపారాల పేరిట వందల వేల కోట్లు రుణాలు తీసుకుని బ్యాంకులకు నామం పెట్టి విదేశాలకు చెక్కేస్తున్నా,బ్యాంకుల్ని దివాలా తీయిస్తుంటే ప్రతిఘటించాల్సిన కార్మిక వర్గం ప్రేక్షకపాత్రకు పరిమితం కారాదు.అదంతా ఈ దేశ శ్రామిక వర్గం సాధించిన ఉత్పత్తి సంపదల ప్రతిఫలం కదా?

కానీ కార్మికవర్గ పోరాట స్వభావాన్ని,చైతన్యాన్నీ దెబ్బతీయడానికి పాలకపక్ష సహకారం పొందడంలో నయా పెట్టుబడిదారీ వర్గం విజయం సాధించింది. పాలకుల పలుకుబడి ముందు కొండకచో న్యాయ వ్యవస్థ సైతం కళ్లకు గంతలు కట్టుకుంది.

దీనికి ముగింపు ? కార్మిక వర్గ కల్యాణం ఎప్పుడు? అందుకోసం తలపెట్టే సమస్త ఉద్యమాల్లో కార్మిక, కర్షక,అణగారిన బడుగు,బలహీన వర్గాలు చేయి చేయి కలిసి నడిచేది ఎన్నడో..నయా బానిసత్వానకి ముగింపు పలకాలి.అందుకు స్ఫూర్తిగా చికాగో అమర వీరులకు జోహార్లు.??

# కలం కార్మికుడు శ్రీకాంత్ ఆత్మహత్య



వేధింపులు, వత్తిడి కారణంగా మరో కలం కార్మికుడు కన్నుమూశాడు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల వార్త దినపత్రిక జర్నలిస్ట్ పొన్నం శ్రీకాంత్ ఏప్రిల్ 13వ తేదీ రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. చిన్నవయుసులో ఉన్న యువకుడు, అవివాహితుడు, జీవితంలో ఇప్పుడిప్పుడే సవాళ్లను ఎదుర్కొంటున్నవాడు వేధింపులు భరించలేక ఆత్మహత్య మార్గమని కన్నుమూయడం విచారకరం.

రామగిరి మండలంలో వార్త దినపత్రికకు విలేకరిగా శ్రీకాంత్ పనిచేస్తున్నాడు. పెద్దపల్లి అండర్ రైల్వే బ్రిడ్జి వద్ద ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీకాంత్‌కు జర్నలిజం వృత్తిలో కొందరు వ్యక్తులు అడ్డు తగులుతున్నారని మానసిక ఆవేదనతో ఆత్మహత్య తప్ప మార్గం లేదని భావించి చనిపోతున్నట్టు లేఖ రాసి మరణించాడు. తన చావుకు కారణం రామగిరి మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు అని సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేశాడు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



**రాజమండ్రిలో జరిగిన దాడిలో గాయపడిన ప్రజా వార్త ఎడిటర్ గిరీష్ కుమార్ ను ఆస్పత్రిలో పరామర్శిస్తున్న ఫెడరేషన్ జిల్లా నాయకులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

General Administration (I&PR) Department – Media Relations – Modification of A.P. Media Accreditation Rules issued in G.O.Ms.No.142,GA(I&PR) Department, Dt. 20.11.2019 – Modifications – Orders – Issued.

*******************************************************************************

**GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT**

G.O.Ms.No.38 Dt.30.03.2023

Read the following:

1. G.O.Ms.No.176, G.A(I&PR) Department , dt.7.4.1999.
2. G.O.Ms.No.96, G.A (I&PR) Dept., dt.08-03-2006.
3. G.O.Ms.No.142, G.A(I&PR) Dept., dt.20.11.2019.
4. From the Commissioner, I&PR, A.P., Vijayawada Lr.No.07090/MR/2022,dt.15.02.2023.

***

ORDER:

In the reference 3rd read above, Government have issued orders in A.P. Media Accreditation Rules, 2019 to grant accreditations to the media representatives at State Head Quarters, Publishing centers and in the Districts of Andhra Pradesh.

2. The Commissioner, I&PR in his letter 4th read above has reported that, due to COVID-19 pandemic the size of the daily news papers, structure of the news papers and circulation of the news papers significantly decreased. Many small Newspapers have closed the operations and Big Newspapers also reduced their staff and number of pages in their papers. Most of the big newspapers have stopped their District tabloids during pandemic. And also keeping in view of the formation of 13 news Districts in the State, it is imperative to constitute 26 DMACs.

3. The Commissioner, I&PR had constituted a Committee to examine the present rules and to make suitable suggestions to bring out a new comprehensive and integrated G.O. to suit the present scenario. The Committee has examined the G.O.Ms.No.142, GA(I&PR) Department, Dt.20.11.2019 and the prevailing conditions in print and electronic media regarding the issue of accreditations, since the Welfare schemes like Health Cards, Comprehensive Insurance, Pensions etc., are linked with accreditations at State and District Level.

4. Based on the recommendations of the Committee, the Commissioner, I&PR, has send proposal to Government to bring out new comprehensive and integrated A.P. Accreditation rules, 2023, after modifications to A.P. Media Accreditation Rules, 2019 issued in G.O.Ms.No.142, GA(I&PR) Department, dated: 20.11.2019 to suit the present scenario.

5. Government, after careful examination of the proposal of the Commissioner, Information & Public Relations, A.P., and in supersession of the existing A.P. Media Accreditation Rules, 2019 issued in G.O.Ms.No.142 GA (I&PR.I) Dept., dt.20.11.2019, hereby issues the Andhra Pradesh Media Accreditation Rules, 2023 as specified in the Annexure to this order.

6. These Rules shall come in to force with immediate effect.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

**THUMMA VIJAY KUMAR REDDY**
**EX-OFFICIO SECRETARY TO GOVT (I&PR)**

To
The Commissioner, I&PR, A.P., Vijayawada (w.e.)
All District Collectors in the State.
All Regional Joint Directors and DIPROs in the State through
the Commissioner, I&PR, A.P., Vijayawada.
The Commissioner of Printing, Stationery and Store Purchases, A.P.,
Copy to :
P.S. to Prl. Secretary to Hon'ble CM
P.S. to Hon'ble Minister (I&PR)
P.S. to Chief Secretary
P.S. to Advisor (Communications)
P.S. to E.O. Secretary to Govt. (I&PR)
SC/SF

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

## ANNEXURE
## (To G.O.Ms. No.38 GA (I&PR) Dept., Dt.30.03.2023)

**1. SHORT TITLE AND APPLICATION:-**

a. These Rules may be called the Andhra Pradesh State Media Accreditation Rules 2023.

b. These rules shall apply to grant of accreditation to the Media Representatives including Desk Journalists at the State Head Quarters, Publishing Centers and in the Districts of Andhra Pradesh.

**2. DEFINITIONS: In these rules unless the context otherwise requires:-**

a. "ACCREDITATION" means the recognition of a Media representative by the Government for the purpose of access to all sources of official information in the Government.

b. ACCREDITATED MEDIA REPRESENTATIVE" means the Media Representative who has been granted accreditation in accordance with these rules.

c. "BIG DAILY/PERIODICAL" means Newspaper or Periodical having a circulation of above 75,000 copies per day/ per issue or as decided by the registrar of Newspapers of India from time to time.

d. "BUREAU CHIEF" means the Head of the Bureau of Newspaper or News Agency or Satellite/Cable Channel with news content.

e. "COLLECTOR" means the Collector of the District concerned.

f. "COMMISSIONER" means the Commissioner or Special Commissioner or the Director.

g. "COMMITTEE" means the State or the District Media Accreditation Committee.

h. "DEPARTMENT" means the Information and Public Relations Department.

i. "DIPRO" means the District Information & Public Relations Officer concerned who is head of the department in the district.

j. Editor means the person who is declared as Editor of Newspaper/periodical as declared in RNI Certificate.

k. "ELECTRONIC MEDIA CHIEF/ EDITOR" means the Head of Satellite Channel with news content and declared Head of the News Division of the Satellite News Channel.

l. "Head of Cable Network/ NEWS EDITOR News division means" one who heads the news division of Cable Channel as defined in the Cable Television Network Regulations Act 1995.

m. "GOVERNMENT" means the Government of Andhra Pradesh.

n. "MEDIUM DAILY/PERIODICAL" means Newspaper or Periodical having circulation between 25,001 to 75,000 copies per day/per issue or as decided by the Registrar of Newspapers of India from time to time.

o. "Official Media Unit" means:

   i. The news unit of Doordarshan, All India Radio, Press Information Bureau, News Reel Unit and periodical of Government of India.

   ii. The Publicity Cell, Media Relations Section, Photo Section, Video Unit, News Recording Unit, Periodical Unit of the Information and Public Relations Department.

   iii. The News Unit of the Andhra Pradesh State Film, Television and Theatre Development Corporation.

   iv. Persons dealing with Media of the AP Digital Corporation.

p. "News Agency means" the News Agency or Feature Agency or News Photo/video Agency dealing with News or News Photo/video of Public Interest.

q. "NEWS MEDIA" means the newspaper or periodical or Agency or ELECTRONIC Media Unit.

i) "MEDIA REPRESENTATIVE" means the Press Representative, Government Media Representative, Private Satellite channel/cable channel with news content representative.

ii) "PRESS REPRESENTATIVE" means the Editor, Bureau Chief, DESK IN CHARGE, Desk Journalist, SUB EDITOR Correspondent, Reporter, Photographer, Cartoonist, Sports correspondent, Cultural and film correspondent representing any Newspaper, periodical, News Agency, feature Agency, News Photo /video agency.

iii) "GOVERNMENT MEDIA REPRESENTATIVE "means the representative of the Media Units of the Government of India, Government of Andhra Pradesh, Andhra Pradesh State Film, Television and Theatre Development Corporation and Andhra Pradesh Digital Corporation.

iv) ELECTRONIC MEDIA REPRESENTATIVE, "Satellite Channel and Cable News Net Work Representative" means News Editor, Asst. Editor, the Input Editor, Output Editor, Copy Editor, News Coordinator, Bureau Chief, News Producer/Sub-Editor, News Reader, Content Producer, Voice Over, Desk Journalist, Correspondent /Reporter, Video Cameraman, Video Editor, Graphic Designer representing from any Satellite/Cable network.

r. "NEWS PAPER" means a daily newspaper containing news of public interest.

s. "NOTICE" means seven days notice in advance to the members of the accreditation Committee prior to the date of meeting. In case of emergency 48 hours prior intimation to the date of meeting.

t. "PERIODICAL" means weekly or fortnightly or monthly containing news of public interest other than caste based and religion based.

u. "Electronic Media unit means the satellite news channels and cable network media units managed by Private organisations other than government media units.

i. "SATELLITE NEWS CHANNEL" means a news and current affairs TV channel broadcast through Satellite in India and approved/permitted by the Ministry of I&B, Government of India and having at least 50% of news content.

ii. "CABLE NEWS CHANNEL" means a Cable Television Network registered under Cable Television networks (Regulations) Act 1995 of the Ministry of I&B, Government of India and having at least 3 news bulletins of 30 minutes each everyday, with own running cable.

v. "QUORUM" means a minimum of 2/3 members of the total Accreditation Committee.

w. "SMALL DAILY/PERIODICAL" means the Newspaper having 2000 copies to 25,000 copies circulation per day, periodical having 1,000 copies to 25,000 copies per week/ fortnight/ month per issue or as defined by the Registrar of Newspapers of India from time to time.

x. "STATE HEAD QUARTERS" means the area which comes under Capital.

y. "WORKING JOURNALIST" means any journalist as defined in the Working Journalists (Conditions of Service and Miscellaneous Provisions Act, 1955) as amended from time to time.

**3. TERM AND COMPOSITION OF THE COMMITTEE:**

1. (a) There shall be State Media Accreditation Committee and District Media Accreditation Committee.

(b) The term of the said committees is two years from the date of appointment. However the Committee shall continue to function till a new committee is constituted. The Committee shall meet once in three months or as and when necessary for issue and replacement of Accreditations.

2

(c) In case of resignation or death of a member, the vacancy shall be filled with an alternative member, by getting nomination from the nominating authority, as the case maybe.

(d) In case of no woman Journalist is available, then only a male Journalist of that category may be included as a member.

**2. The State Media Accreditation Committee shall consist the following members.**

| | | |
|---|---|---|
| a | The Commissioner, Information and Public Relations Department | Chairman |
| b | The Representatives of Big and Medium Daily newspapers published from the State (Print Media Journalists and Editors) not exceeding 4 members to be nominated by the Government (Among four, one should be an Editor and 2 Woman Journalists) | 4 Members |
| c | The Representatives of Small daily newspapers not exceeding 2 members to be nominated by the Government. (One of them should be a woman Journalist) | 2 Members |
| d | The Representatives of the Electronic Media including Video Journalists not exceeding 3 members to be nominated by the Government (One of them should be a woman Journalist) | 3 Members |
| e | The Representative of the Photo Journalists not exceeding one member to be nominated by the Government | 1 Member |
| f | The Representative of the Labour Department not below the rank of Joint Commissioner | Member |
| g | The Representative of YSR Aarogyasri Health care Trust not below the rank of Joint Director or equivalent Designation | Member |
| h | The Representative of Housing Department not below the rank of General Manager | Member |
| i | Chief Public Relations Officer of South-Central Railway or his nominee | Member |
| j | The Representative of Public Transport Department (A.P.S.R.T.C) not below the rank of Executive Director | Member |
| k | The Director/Addl. Director, I&PR Dept | Member |
| l | Chief Information Engineer/ Regional Information Engineer, I&PR Dept | Member |
| m | The Joint Director (Media Relations) I&PR Dept | Member-Convener |

**3. The District Media Accreditation Committee shall consist the following members.**

| | | |
|---|---|---|
| a | The District Collector | Chairman |
| b | The Representatives of Big and Medium Daily newspapers published from the State (Print Media Journalists /Editors) not exceeding 2 members to be nominated by the Government. (One of them should be a woman Journalist) | 2 Members |
| c | The Representatives of Small daily newspapers not exceeding 1 member to be nominated by the Government. | 1 Member |
| d | The Representatives of the Electronic Media including Video Journalists not exceeding 2 members to be nominated by the Government. (One of them should be a woman Journalist) | 2 Members |
| e | The Representative of the Photo Journalists not exceeding one member to be nominated by the Government | 1 Member |
| f | The Representative of the Labour Department not below the rank of Assistant Commissioner | Member |
| g | District Coordinator of YSR Aarogyasri Health care Trust | Member |
| h | The Representative of Housing Department not below the rank of Executive Engineer/ Manager | Member |
| i | The Representative of Indian Railways at District Headquarters not below the rank of Station Master | Member |
| j | The District Public Transport Officer of A.P.S.R.T.C or his nominee not below the rank of Depot. Manager | Member |
| k | The DIPRO of I&PR Department | Member-Convener |

#### 4. Terms and Conditions of SMAC and DMAC:

a) The Print Media (Big, Medium, Small & Photo) and Electronic Media Journalists must have more than 5 years' experience in Journalistic field.

b) He/ She shall be well aware of Journalistic issues and service motto in Journalistic field.

#### 5. SCOPE AND PERIOD OF ACCREDITATION:

a) Accreditation may be given in accordance with the rules to the media representatives at the State Headquarters and in the districts as recommended from time to time by the Committee. The Editor of daily newspapers and periodicals should apply for accord of accreditation at the place of Publication Centre only. The members of the State Media Accreditation Committee/District Media Accreditation Committee shall also be given accreditation at State/District level, if the member is not accredited at State /District Headquarters.

b) Accreditation is personal and not transferable.

c) Accreditation shall not confer any official or any special status for media representatives.

d) Accreditation shall be issued to a press/ media representative to pursue the profession of journalism and not for any other purposes.

e) An accredited media representative shall not use the words "Accreditated to the Government of Andhra Pradesh" on visiting cards, letter heads or on any other form, any other literature. Any Violation of these rules which is brought to the notice of the Government (I&PR Dept.,) will be viewed seriously. His/Her Accreditation shall be cancelled without any notice and the individual will be barred from granting Accreditation for a period of two years.

f) When an accredited media representative ceases to represent the media organisation on whose behalf he/she is accredited or when the newspaper or periodical or News agency or Media Unit ceases to function, the fact shall be brought to the notice of the Commissioner/Collector in Writing within (fifteen) 15 days by both the representatives and the Editor/Bureau Chief/ Head of the Satellite Channel & Cable network and the accreditation card shall be returned to the Commissioner or the Dist. Collector by the Editor/Bureau Chief of the Organisation. If the representative fails to surrender the Accreditation Card within three months from the date of he/she ceases to represent the organisation, he/she shall not be extended the accreditation facility for a period of Five years, even if he/she shall represent any other organisation. If any accredited Media representative ceases to represent the media organisation and fails to surrender the card, the organisation also should be made accountable and the Media organisation should not be issued another card applied in place of the unsurrendered card, even if the organisation is eligible otherwise.

g) The period of accreditation for the Media Representatives at the State and District headquarters shall be for two years.

h) Officers authorized by the Commissioner or the Collector shall be permitted to cross check the circulation and CABLE CONNECTIONS and other details of the Newspaper/ Periodical/News Agencies / Satellite channel / Cable Networks organisations periodically or at any time.

i) The Members of the Committee shall also be permitted to make surprise and random checks with the prior permission from Chairman of SMAC/DMAC to verify the circulation figures of daily newspapers and periodicals in support of documents filed by them.

j) The total circulation in the entire State is taken as criteria for entitlement of Accreditations to Dailies at State Level.

#### 6. ELIGIBILITY CRITERIA FOR NEWS PAPERS:

The following factors are to be taken into consideration for issue of accreditation in respect of Newspapers.

a) A daily newspaper having a minimum CERTIFIED circulation of 2000 copies is eligible for accreditation to its representatives.

b) Daily newspaper shall publish a minimum of 2000 copies per day and shall publish 24 issues per month to be eligible for sanction of 1+1 accreditations. Those dailies shall submit CA certificate as proof of circulation.

c) Small Newspapers shall submit CA certificate as prescribed by the I&PR Department to obtain full term accreditation (2 years) as per eligibility, in case of CA certificate obtained contains abnormal circulation figures from printer, then cross check will be done strictly as per Rule 5 (h).

d) The minimum sides of the daily newspapers or periodicals for accreditation eligibility shall be as mentioned in the Schedule A.

e) The contents of the newspapers shall include news emanating from the Government and its departments on social, political, economic, developments and other matters of public interest and public importance. The newspaper should contain 50% news out of the total print area, such as articles, reports, editorial, current news but not fiction.

f) A daily Newspaper is entitled for one accreditation to its Editor or to the correspondent recommended by the Editor from the date of obtaining RNI certificate initially. The additional accreditations shall be considered only after completion of six months period from the date of obtaining RNI certificate.

g) No daily Newspaper shall be extended accreditation facility without Registrar of Newspapers of India registration number.

h) The Daily Newspapers shall submit Audit Bureau of Circulation or Registrar of Newspapers of India Certificate in support of the circulation claimed and the Chartered Accountant Certificate for an initial period of 3 years from the date of RNI registration after that, it shall not be accepted as proof of circulation. However, the Committee may consider the submission of the Chartered Accountant Certificate as per the imprint line of the printer as a proof of circulation.

i) A daily newspaper with less than 75,000 copies of circulation per day the accreditation eligibility to its representative where more than 100 copies are sold, at that particular place other than state Headquarters, the publisher's certificate of printed and sold copies shall be enclosed. The entitlement of number of accreditations at State and District Headquarters for big, medium and small dailies shall be governed by the criteria mentioned in Schedules B, C & D respectively.

j) Daily Newspaper including District Editions shall supply one copy of daily from the date of commencement to the office of the Commissioner, (M.R. Section) / District Information Public Relations Officer /Asst. Public Relations Officer (MR) depending upon its place of publication and obtain acknowledgment. "Regularity of medium and small daily newspapers shall be verified before and after issue of accreditations. The accreditation extended to those papers which are not regular shall be cancelled by the committee. Accreditation cannot be extended to those for the subsequent year.

k) A Small daily Newspaper shall publish minimum 2000 copies regularly and submit CA certificate as proof of circulation, they may be eligible for 1+1 accreditation.

**7 . ELIGIBILITY CRETIRIA FOR PERIODICALS:**

The following factors are to be taken into consideration in respect of periodicals:

a. A periodical having a minimum certified circulation of 1,000 copies is eligible for issue of Accreditation to its Editor or its representative in the districts.

b. A periodical shall publish minimum 1,000 copies per issue (week / fortnight / month) is eligible for sanction of one accreditation. Those periodicals shall submit CA certificate as proof of circulation.

c. Periodicals shall submit CA certificate as prescribed by the I&PR Department to obtain full term accreditation (2 years) as per eligibility, in case CA certificate obtained contains abnormal circulation figures from printer, then cross check will be done strictly as per Rule 5 (h).

d. A Periodical having a circulation of more than 10,000 copies is eligible for issue of accreditations at State headquarters if it is a publication centre.

e. No periodical shall be extended accreditation facility without RNI registration.

f. Periodicals having circulation above 25,000 copies shall submit ABC or RNI Certificate, in support of the circulation claimed and the Chartered Accountant Certificate shall not be accepted as proof of circulation. However, the Committee may consider the Chartered Accountant Certificate as per the imprint line of the printer as proof of circulation for an initial period of 3 years from the date of RNI registration.

g. The contents of the periodicals shall include news emanating from the Governments and its Departments and 50% of articles should be on current, social, political, economic and other matters of public interest.

h. A Weekly shall publish not less than (forty five) 45 issues, a fortnightly not less than (twenty two) 22 issues and a monthly not less than (eleven) 11 issues in a year.

i. The sides of the periodicals for eligibility to accreditation are mentioned in the Schedule-A.

j. The Minimum standing of the periodical shall be six months.

k. The big, medium and small magazines are eligible for accreditation subject to fulfillment of other prescribed conditions. The number of accreditations eligible to such magazines are shown in Schedule E.

l. Regularity of periodicals shall be verified before and after issue of accreditation. If the periodical found to be default of the previous year, accreditations shall not be considered for the corresponding year.

**8. ELIGIBILITY CRITERIA FOR NEWS AGENCIES:**

The following factors are to be taken into consideration for issue of accreditation in respect of news agencies or local news agencies and feature agencies, both at State and District Level.

a. The news agency shall be registered under Shops and Establishments Act or Companies Act at the time of commencement and its standing should be more than five years at State level and three years at Districts.

b. The news agency should have a minimum staff of 5 (five) including two correspondents /Photographers.

c. The minimum gross annual income of the agency should be Rs.5,00,000 from the Journalistic activity.

d. The Agency should have minimum six paying subscribers from among accreditated newspapers and media units.

e. The agency shall have Computer with internet facility or telephone or fax facilities and messenger service to supply news or photographs to its subscribers.

f. News agency shall submit the Annual Income Certificate by the Chartered Accountant along with IT returns of two preceding financial years prior to date of application for fresh or renewal of accreditations.

g. The agencies shall submit the press clippings of items published in different newspapers empanelled by I&PR Department once in 3 months. There shall be more than 2 items per day or average 60 items per month for each accreditation issued. News Agencies shall submit 3 months press clippings prior to the date of application for fresh or renewal of accreditations.

h. The nature of service of news agency shall be responsible, impartial and non- communal in nature.

i. The entitlement for News Agencies is detailed in Schedule F.

**9. ELIGIBILITY CRITERIA FOR PHOTO/VIDEO NEWS AGENCIES:**

a. The Photo News Agency shall have a minimum standing of 5 (Five) years at the State level and 3 (three) years at the district level, and shall be registered under the Shops and Establishments Act, from the date of inception.

b. The minimum gross annual income of the News Photo Agency shall be Rs.3,00,000 (Rupees Three Lakhs) per annum from the accredited newspapers and media units. The Agency shall submit the Annual Income Certificate issued by the Chartered Accountant along with IT returns of two preceding financial years prior to date of application.

c. The Agency shall have minimum six paying subscribers from among accredited newspapers and media units.

d. The news photo agency shall submit the photo clippings of Photographs published in different newspapers empanelled by I&PR Department for a period of 3 months prior to date of application for accreditation or renewal. There shall be 2 Photographs per day or average of 50 photographs per month for each accreditation received.

e. The entitlement under this category is detailed in Schedule G.

f. The electronic media news agency shall have minimum 5 years of standing at State level and 3 years of standing at District level and shall be registered under shops and establishment Act from the date of inception. The minimum gross annual income of agency shall be Rs.10 lakh per annum. The agency shall submit annual income certificate issued by Chartered Accountant showing the particulars of studio along with IT returns. The agency shall submit 3 months Video news clippings prior to date of application which telecast with courtesy logo from empanelled news channels of I&PR. There shall be 2 video clippings per day or average of 50 Video clippings per month for each accreditation received. The entitlement under this category is defined in schedule G.

**10. ELIGIBILITY CRITERIA FOR SATELLITE CHANNEL/CABLE NETWORK WITH NEWS CONTENT:**

The Satellite Channels must be approved/permitted by Ministry of I&B, Govt. of India, and the Cable Channels must be registered under the Cable Television Networks (Regulation) Act, 1995.

a. The Electronic Media having a minimum standing of one year is eligible for accord of accreditation.

b. The nature of telecast shall be responsible, impartial, noncommunal and shall uphold the social and cultural fabric of the country.

c. The entitlement of accreditations as detailed in the Schedule-H.

d. "The SMAC/ DMAC may consider providing accreditation facilities to Satellite News Channels, Satellite Channels with news content and Cable Network with own running cable channels with news content where studio setup is established. The news telecast per day shall be a minimum of 1½ hours for Satellite channels and 1 ½ hours for Cable Channels."

e. Cable Network Channels who are telecasting in all 26 Districts of the State are only eligible for applying for accreditation at State Level.

f. For News channels who do not have own running cable and which are registered with A.P. Fiber net before September, 2021 and are paying the requisite fee to A.P. Fiber net regularly and running continuously are eligible for accreditation in that District.

**11. ELIGIBILITY CRITERIA FOR PRESS REPRESENTATIVES:**

The press representative as defined in working Journalist Act i.e. the Editor, Bureau chief, Desk journalists, correspondent, Reporter, Photographer and cartoonist representing any newspaper or periodical or news agency shall fulfill the prescribed conditions for issue of accreditations.

a. His/ Her full time avocation shall be profession of journalism. He/She shall be a staff correspondent or reporter or Editor-cumCorrespondent or Editor or Staff Photographer or Staff Correspondent-cum-Photographer or staff cartoonist in any newspaper or news agency for issue of accreditation.

b. The State Media Accreditation Committee shall issue accreditation at State Hqs., to the Media Representative who fulfils the norms prescribed in these rules.

c. His/ Her residence shall be State Headquarters for issue of accreditation at State level.

d. The Dist. Media Accreditation Committee shall give accreditation at the District/constituency/Mandal level to the bonafide Media Representatives who fulfill the norms stipulated in these rules.

e. His/ Her residence shall be the publishing centre or District/constituency or Mandal Headquarters for which accreditation is sought.

f. Accreditations to correspondents at Mandal level shall also be given on the basis of producing press clippings from the Newspaper in which he/she is working. The number of press clippings shall not be less than ten per month for three months prior to his/her application.

g. He/ She shall not be an employee of any other organisation including OUT SOURCING/ CONTACT BASIS/ Government Department, public sector undertakings and local bodies etc.

h. He/ She shall have spent not less than five, three and two years in the profession of journalism for accreditation at State Headquarters, District Headquarters and at constituency/Mandal level respectively. The proof of experience shall be the identity card issued by the management or Pay slips/ Bank Statement.

i. The Correspondents and Desk Journalists for the State and District level must be having qualification of a Degree from a recognised University or must possess accreditations for the last Three (3) consecutive years or furnishing an authorisation letter from the Management of the Media House/ Organisation that he/she is an employee (proof shall be submitted).

j. The Correspondents and Desk journalists at Constituency and Mandal level must be Intermediate passed or having 2 years of accreditation cards or furnishing an authorisation letter from the Management of the Media House that he/she is employee (Proof shall be submitted).

**12. ELIGIBILITY CRITERIA FOR FREELANCE CORRESPONDENT/ PHOTOGRAPHER/ CARTNOONIST AND VETERAN JOURNALIST:**

a. A freelance correspondent/photographer/cartoonist who has experience of minimum 10 years in a newspaper or news agency or photo news agency or Government Media or Electronic Media units may be considered for issue of accreditation on his/her application if his/her principal avocation continuous to be Journalism.

b. A freelance correspondent shall submit 12 articles published with by line in big medium dailies/magazines in the year proceeding to the date of application.

c. Freelance photographers/Cartoonists shall submit 12 photo/cartoon clippings published in different daily newspapers/periodicals for a period of six (6) months prior to the date of application for accreditation/renewal along with a certificate to the effect of publication from the respective organisation.

d. The veteran Journalists can be issued accreditation as VETERAN on application to those who have completed Fifty-Eight (58) years of age and having 20 years of experience in the field of journalism without insisting on any other formalities (proof to be enclosed). In exceptional cases the Commissioner, I&PR and DISTRICT COLLECTOR can extend accreditation to the veteran Journalists, without insisting on any formalities.

e. Retired officers of the I&PR Dept., closely associated with media during their tenure of service and PRESENTLY pursuing the activity of Journalism can be considered for issue of accreditation on application, without insisting on any formalities.

f. A freelance Correspondent/Videographer/Animator who has experience of minimum 10 years in Satellite/Agency or Govt. Media shall submit 12 Video Clippings Telecast in different News Channels for a period of 6 months prior to the date of application for accreditation/renewal along with a certificate to the effect of telecast from the respective organization.

**13. ELIGIBILITY CRITERIA FOR ELECTRONIC MEDIA REPRESENTATIVES:**

a) The correspondent shall have spent nit less than Five (5) years of service in the profession of Journalism for accreditation at the State Hqs. Or Three (3) years in the distrait/constituency level.

b) The Video Cameraman shall have a minimum of Two (2) years' service in the profession for accreditation at State/District/consistency level.

c) His/her residence shall be State or Dist./constituency Headquarters for issue of accreditation at State or District Headquarters/ constituency Headquarters as the case may be(proof should be enclosed) Aadhar/ Voter ID/ Driving License / LPG Gas connection etc.

d) The Satellite and cable channel representatives shall submit CDs of news telecast preceding one month at the time of applying for accreditation.

**14. PROCEDURE FOR ACCREDITATION:**

a. The Editor of Newspaper or Chief of the News Bureau/Head of the Govt. Media/CEO/Input Editor of Electronic Media/Freelancer/ Veteran shall apply to the Commissioner for issue of accreditation for the media representatives at State Head Quarters and to the Collector in the District in the prescribed proforma.

b. All the applications for accreditation shall be placed before the Committee and accreditation will be granted on the recommendations of the Committee.

c. If the Committee for any reasons duly recorded in its minutes, decides not to grant accreditation to an applicant, the fact of such decision shall be communicated to the organisation or freelancer concerned.

d. Accreditation given to one representative at a single place only either at State/District level where he/she is working.

e. The Commissioner at State headquarters and the Collector in the District may issue temporary accreditation to the Media representatives for a maximum period of six months at a time to avoid inconvenience to the Journalists and also 3 months to cover specific events.

**15. ACCREDITATION TO GOVERNMENT MEDIA REPRESENTATIVES:**

The following categories may be considered for issue of accreditations to Media units namely:-

**1. GOVERNMENT OF INDIA:**

a. The News Editor/Correspondent/Cameraman of News unit of Doordarshan.
b. The News Editor/Correspondents of the News Unit of All India Radio.
c. The Representatives of the Press Information Bureau.
d. The News Reel Officer of Films Division.
e. The Representatives of the periodicals of the Government of India.

**2. STATE GOVERNMENT(I&PR) DEPARTMENT:**

a. The Representatives of the Press Bureau and Media Relations Section, and persons associated with Media activities of I&PR Department in State/District.
b. The Photographers working in the Photo Section
c. The Video cameraman working in the Video Unit at State/District
d. The Operators working in the News Recording Unit
e. The Representatives of the State Government periodicals.
f. The officially designated PROs appointed by State Government, working in the Minister's/ Secretary's peshies.

**3. A.P.STATE FILM, TELEVISION AND THEATRE DEVELOPMENT CORPORATION:**

a. Appointed by Government Representatives of the News Unit.
b. The Video cameraman working in the News Unit.

**4. AP DIGITAL CORPORATION:**

a. Officers dealing with Media.

**16. WITHDRAWAL OF ACCREDITATION:**

The Committee/Commissioner/Collector may suspend/withdraw the accreditation issued to any media representative under the following circumstances namely.

a. If an accreditated representative is engaged in non-Journalistic activities or conducts himself/herself in an unprofessional or undignified manner or uses his professional offices for unprofessional or unethical purpose and misuse of accreditation cards proved with Criminal Case.

b. If an accreditated representative is found to have given false information fully about himself/herself or about his/her organization and if the Committee after given reasonable opportunity is satisfied that the charges are true.

c. If the organization ceases to function or ceases to fulfill the conditions of eligibility.

d. If the representative ceases to work in the organization.

e. If the Editor or Bureau Chief or Head of the Media Unit or Electronic Media wants for cancellation of accreditation to their representatives.

f. If the Newspaper/Periodical/News Agency do not give accurate and authentic circulation figures, gross annual income and other data as prescribed in these rules.

**17. APPEAL:** The aggrieved applicant or organization shall be entitled to make an appeal for reconsideration to the Commissioner for district level accreditation and to the Secretary, GA (Information and Public Relations) Department for State Level Accreditation.

**18. REVIEW:**

a. There shall be a review of the list of accreditations finalised by the SMAC/DMAC at the end of two years.

b. For purpose of such a review, information regarding circulation, gross revenue and eligibility criteria as prescribed in these rules are to be furnished by the organisation/freelancers.

c. The Commissioner/Collector may communicate the decision of SMAC/DMAC to the concerned organisations/freelancers whenever necessary.

**19.** Notwithstanding anything contained in these rules Government shall be free to take any action warranted by circumstances in the mater relating to accreditations and the Commissioner, I&PR can issue accreditations depending upon the exigencies.

**SCHEDULE-A**

**PRESCRIBED SIZES OF DAILIES/PERIODICALS FOR ACCREDITATION ELIGIBILITY**

I. The Dailies/Periodicals shall contain 50% of news out of the total print area such as Editorials, Articles, Reports and Current news and not fiction.

II. Sizes:

| | | |
|---|---|---|
| a. DAILIES | : | 4 Demy pages or 8 pages Tabloid. |
| b. WEEKLIES | : | 32 Pages of ¼ Demy or 8 pages Demy. |
| c. FORTNIGHTS | : | 48 Pages of ¼ Demy or 12 pages Demy |
| d. MONTHLIES | : | 64 Pages of ¼ Demy or 16 pages Demy |
| e ANNUAL | : | As this periodical comes out once in a year, No accreditation facility provided. |

## SCHEDULE-B

### I.ENTITLEMENT OF ACCREDITATION FOR EMPANELLED BIG DAILIES
### (CIRCULATION ABOVE 5.00 LAKH COPIES IN THE STATE OF ANDHRA PRADESH)

| Sl No. | Description of the Newspaper Size & Circulation<br>**A Daily newspaper with multi editions with or without own news agency** | State HQ | Group-A Cities | Group- B Cities | Group- C Cities | At Mandal Level |
|---|---|---|---|---|---|---|
| | | | Vsp, Vja, Tpt | All Municipal Corporations other than Group -A Cities | Other Districts | |
| 01 | 14-16 Demy pages and above including District Pages/ Tabloid with Sunday magazine | 29C.<br>30D<br>6 P. | 12 C<br>12 D<br>2P | 10 C<br>10 D<br>1 P | 8 C<br>8 D<br>1 P | 1C |
| 02 | 10 -12 Demy pages including District Pages/ Tabloid with Sunday magazine) | 23C<br>25D<br>5P | 8 C<br>8 D<br>2 P | 6 C<br>6 D<br>1 P | 4 C<br>4 D<br>1 P | 1C |
| 03 | 08-10 Demy pages including District Pages/ Tabloid with Sunday magazine) | 16C<br>20D<br>3 P | 6 C<br>6 D<br>1 P | 4 C<br>4 D<br>1 P | 2 C<br>2 D<br>1 P | 1C |
| 04 | National & other Daily Newspapers Published outside AP (Upcountry Newspapers) | 3C<br>1P | 1 C<br>1 P | Nil | Nil | Nil |

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer**
**Vsp= Visakhapatnam, Vja= Vijayawada, Tpt= Tirupathi**

### II. ENTITLEMENT OF ACCREDITATION FOR EMPANELLED BIG DAILIES
### (CIRCULATION FROM 3,00,001 TO 5.00 LAKH COPIES IN THE STATE OF ANDHRA PRADESH)

| Sl No. | Description of the Newspaper Size & Circulation<br>**A Daily newspaper with multi editions with or without own news agency** | State HQ | Group-A cities | Group- B Cities | Group- C Cities | At Mandal Level |
|---|---|---|---|---|---|---|
| | | | Vsp, Vja, Tpt | All Municipal Corporations other than Group -A Cities | Other Districts | |
| 01 | 14-16 demy pages and above including District pages / Tabloid with Sunday magazine | 25C<br>28D<br>6 P. | 8 C<br>8 D<br>2 P | 6 C<br>6 D<br>1 P | 4C<br>4 D<br>1 P | 1 C |
| 02 | 10 -12 Demy pages including District pages/ Tabloid with Sunday magazine) | 21C<br>24D<br>5P | 6 C<br>6 D<br>2 P | 4 C<br>4 D<br>1 P | 2 C<br>2 D<br>1 P | 1 C |
| 03 | 08-10 Demy pages including District pages/ Tabloid with Sunday magazine) | 16C<br>18D<br>4 P | 4 C<br>4 D<br>1 P | 2 C<br>2 D<br>1 P | 1 C<br>1 D<br>1 P | 1 C |
| 04 | National & other Daily News papers Published outside AP (**Upcountry Newspapers**) | 2C<br>1P | 1 C<br>1 P | Nil | Nil | Nil |

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer,**

### III. ENTITLEMENT OF ACCREDITATION FOR EMPANELLED BIG DAILIES
### (CIRCULATION FROM 75,001 TO 3.00 LAKH COPIES IN THE STATE OF ANDHRA PRADESH)

| Sl No. | Description of the Newspaper Size & Circulation<br>**A Daily news paper with multi editions with or without own news agency** | State HQ | Group-A Cities | Group- B Cities | Group- C Cities | At Assembly Constituency Level |
|---|---|---|---|---|---|---|
| | | | Vsp, Vja, Tpt | All Municipal Corporations other than Group -A Cities | Other Districts | |
| 01 | 14-16 Demy pages and above including District Pages/ Tabloid with Sunday magazine | 23 C<br>27D<br>6 P. | 6 C<br>6 D<br>2 P | 4 C<br>4 D<br>1 P | 2C<br>2 D<br>1 P | 2 C |
| 02 | 10 -12 Demy pages including District Pages/ Tabloid with Sunday magazine) | 18 C<br>22D<br>5P | 4 C<br>4 D<br>1 P | 2 C<br>2 D<br>1 P | 1 C<br>1 D<br>1 P | 2 C |
| 03 | 08-10 Demy pages including District Pages/ Tabloid with Sunday magazine) | 13C<br>16D<br>2 P | 2 C<br>2 D<br>1 P | 1 C<br>1 D<br>1 P | 1 C<br>1 D | 2 C |
| 04 | National & other Daily News papers Published outside AP (Upcountry Newspapers) | 2C<br>1P | 1 C<br>1 P | Nil | Nil | Nil |

11

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer**

## SCHEDULE-C

### ENTITLEMENT OF ACCREDITATION FOR MEDIUM DAILIES

**(CIRCULATION FROM 25,001 TO 75000 COPIES IN THE STATE OF ANDHRA PRADESH)**

| Sl No. | Category A daily news paper published at State Headquarter with own news agency | State HQ | Group-A cities Vsp, Vja, Tpt (If Publication Centre) | Group- B Cities All Municipal Corporations other than Group-A Cities (If Publication Centre) | Group- C Cities Other districts (If Publication Centre) | At Assembly Constituency level where more than 100 copies sold |
|---|---|---|---|---|---|---|
| 01 | 12-14 Demy pages and above including District Pages/ Tabloid with Sunday magazine | 10 C<br>12 D<br>2 P | 2 C<br>2 D<br>1 P | 2 C<br>2 D | 2 C<br>2 D | 1 C |
| 02 | 08 -10 Demy pages and above including District Pages/ Tabloid with Sunday magazine | 7 C<br>8 D<br>2 P | 2 C<br>1 D<br>1 P | 2 C<br>1 D<br>1 P | 2 C<br>1 D | 1 C |
| 03 | 08 Demy pages | 5 C<br>6 D<br>1 P | 1 C<br>1 D | 1 C<br>1 D | 1 C<br>1 D | Nil |
| 04 | National & other Daily Newspapers Published outside AP | 1 C<br>1 P | 1 C | Nil | Nil | Nil |

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer**

## SCHEDULE-D

### ENTITLEMENT OF ACCREDITATION FOR SMALL DAILIES

**(CIRCULATION FROM 2000 TO 25000 COPIES IN THE STATE OF ANDHRA PRADESH)**

| Sl No. | Category | Circulation | State Head Quarters | Group-A cities Vsp, Vja, Tpt (If Publication Centre in Dist HQ) | Group- B Cities All Municipal Corporations other than Group-A Cities (If Publication Centre in Dist HQ) | Group- C Cities Other districts (If Publication in Dist HQ) | Publication centre in Assembly Constituency HQ. |
|---|---|---|---|---|---|---|---|
| 01 | 08 -10 Demy pages and above | 10,001 to 25,000 | 1 C<br>1 D | 4 C<br>4 D | 3 C<br>3 D | 2 C<br>2 D | 1 C<br>1 D |
| 02 | 08 -10 Demy pages and above | 5,001 to 10,000 | 1 C | 3 C<br>3 D | 2 C<br>2 D | 2 C<br>1 D | 1 C<br>1 D |
| 03 | 04-08 Demy pages | 2000 and above | Nil | 1 C<br>1 D | 1 C<br>1 D | 1 C<br>1 D | 1 C<br>1 D |
| 04 | National & other Daily Newspapers Published outside AP | | 1 C | 1 C | Nil | Nil | Nil |

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer**

## SCHEDULE-E

### ENTITLEMENT OF ACCREDITATION FOR PERIODICALS

| Category | Weekly/Fortnightly/Monthly | Group-A cities | Group- B Cities | Group- C Cities |
|---|---|---|---|---|
| | At State Headquarters. ( If Publication Centre) | Vsp, Vja, Tpt (If Publication Centre) | All Municipal Corporations other than Group-A Cities ( If Publication Centre) | Other districts ( If Publication Centre) |
| Circulation between 1000-10000 copies per issue | -NIL- | 1 Editor | 1 Editor | 1 Editor |
| Circulation between 10001-25000. | 1 Editor<br>1 Correspondent | 1 Editor<br>1 Correspondent | 1 Editor<br>1 Correspondent | 1 Editor<br>1 Correspondent |
| Circulation between 25001 to 75000 | 1 Editor<br>1 Correspondent<br>1 Cartoonist/ | 1 Editor<br>1 Correspondent<br>1 Cartoonist/ | 1 Editor<br>1 Correspondent<br>1 Cartoonist/ | 1 Editor<br>1 Correspondent<br>1 Cartoonist/ |

12

| | Photographer | Photographer | Photographer | Photographer |
|---|---|---|---|---|
| Circulation above 75000 | 1 Editor<br>1 Correspondent<br>1 Photographer<br>1 Cartoonist | 1 Editor<br>1 Correspondent<br>1 Photographer<br>1 Cartoonist | 1 Editor<br>1 Correspondent<br>1 Photographer<br>1 Cartoonist | 1 Editor<br>1 Correspondent<br>1 Photographer<br>1 Cartoonist |

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer**

## SCHEDULE –F

**ENTITLEMENT OF ACCREDITATION FOR NEWS AGENCIES AT STATE LEVEL AND AT DISTRICT LEVEL**

| S.No. | Category At State Level | Entitlement of Cards | Category At District Level with By-line/Date Line. | Entitlement of Cards. |
|---|---|---|---|---|
| 01 | Whose annual income is more than Rs.20 lakhs and upto 30 lakhs | 07 C+01 P | Whose annual income is Rs.10 lakhs and above with 400 News items per month | 4 C |
| 02 | Whose annual income is more than Rs.30 lakhs upto 50 lakhs. | 09 C+02 P. | Whose annual income is Rs.8 lakhs and above with 300 News items per month | 3 C |
| 03 | Whose annual income is more than Rs.50 lakhs to One Crore | 11 C+02 P | Whose annual income is Rs.5 lakhs and above with 180 News items per month | 2C |

*** Abbreviations: C= Correspondent, D=Desk Journalist, P=Photographer**

## SCHEDULE –G

**ENTITLEMENT OF ACCREDITATION FOR PHOTO/ VIDEO NEWS AGENCIES AT STATE LEVEL AND AT DISTRICT LEVEL**

### I. FOR PHOTO NEWS AGENCY:

| S.No. | Category At State Level | Entitlement of Cards | Category At District. Level with By-line/Date Line. | Entitlement of Cards. |
|---|---|---|---|---|
| 01 | Whose annual income is from Rs.3 lakhs to 5 lakhs | 04 photographers | Whose annual income is from Rs.3. lakhs to 4 lakhs | 2 photographers |
| 02 | Whose annual income is more than 5 lakhs | 05 photographers | Whose annual income is more than Rs.4 lakhs | 3photographers |

### II. FOR VIDEO NEWS AGENCY:

| S.No. | Category At State Level | Entitlement of Cards | Category At District. Level with By-line/Date Line. | Entitlement of Cards. |
|---|---|---|---|---|
| 01 | Whose annual income is from Rs.12. lakhs to 15 lakhs | 04 Videographers | Whose annual income upto Rs.10 lakhs | 3 videographers |
| 02 | Whose annual income is more than Rs.15 lakhs. | 05 Videographers | Whose annual income is more than Rs.10 lakhs | 4 videographers |

## SCHEDULE – H

**I. ENTITLEMENT OF ACCREDITATION FOR EMPANELLED SATELLITE NEWS CHANNELS**

| S.No. | Category | At State Level | Group-A cities Vsp, Vja, Tpt | Group- B Cities All Municipal Corporations other than Group-A Cities | Group- C Cities Other Districts | At Assembly Constituency Level |
|---|---|---|---|---|---|---|
| 01 | Satellite 24 Hrs Telugu News Channels in AP | 14 C<br>35 D<br>14 V | 2 C<br>2V | 1 C<br>1 V | 1 C<br>1V | 1 C cum V |
| 02 | Satellite Channel with News Content for 1 1/2 Hr. | 06 C<br>10 D<br>06 V | 1 C<br>1 V | 1 C<br>1 V | 1 C<br>1 V | Nil |
| 03 | National Channels (English & Hindi) | 03 C<br>03 V | 1 C<br>1V | Nil | Nil | Nil |

13

**II. ENTITLEMENT OF ACCREDITATION FOR CABLE NEWS CHANNELS WITH OWN RUNNING CABLE AT THE PLACE OF OPERATION.**

| S.No. | Category | SHQ | District HQ Level/ Municipal corporation | Municipalities |
|---|---|---|---|---|
| | | General | General | |
| 01 | Cable Channels with OWN running cable Network with news content not less than 1 ½ Hours per day. | 6C<br>5D<br>6V | 3C<br>2 D<br>3V<br>(where studio setup exists) | 1 C<br>1 D<br>1V<br>(where studio setup exists) |
| 02 | News Channels which are registered with A.P. Fiber Net (Registered with AP Fibernet before Sept, 2021 and running continuously till now) | 2 C<br>2 V | 1 C<br>1 V | 1 C<br>1 V |

***Abbreviations: C=Correspondent, D=Desk Journalist, V=Videographer,**

**SCHEDULE –I**

The following documents are to be submitted by the journalists/organisations/news agencies along with individual application in the prescribed form through Online.

**By Applicant:**

1. Recommendation letter from the organisation concerned.
2. Educational qualification certificate of the Journalist.
3. Latest ID card issued by the organisation.
4. Experience certificate of the Journalist issued by the organisation.
5. One month CD telecast in the Cable Net Work Channel preceding the date of application (For Cable Net Work Channel).
6. Press clippings in respect of Mandal correspondents, news agencies and Freelancers as mentioned in the G.O.
7. Age and experience proof for freelance and veteran Journalists.
8. Self declaration by the Journalist about criminal cases.
9. (3) pass port size photographs of the applicant.

**By Organisation:**

1. RNI Registration Certificate for dailies/periodicals.
2. ABC/ RNI/ CA Certificate of circulation for dailies/periodicals.
3. Photo copy of PAN card and preceding 2 years IT returns of the Organisation (for dailies/periodicals/agencies).
4. Latest copy of Annual returns submitted to RNI (for dailies and periodicals)
5. Publisher's certificate of printed and sold copies (for dailies and periodicals).
6. Information and broadcasting License (for satellite Channels).
7. Latest copy of annual returns submitted to I&B Ministry (for satellite Channels).
8. Certificate of Registration under Cable Television Networks (Regulation) Act, 1995 (for Cable channels).
9. Registration Certificate under Shops and Establishments Act (for news agencies).

**THUMMA VIJAY KUMAR REDDY**
**EX-OFFICIO SECRETARY TO GOVT (I&PR)**




# అగ్రి జర్నలిస్టు గోపీచంద్‌కు ఉగాది పురస్కారం

ఆకాశవాణిలో పనిచేస్తున్న వలేటి గోపీచంద్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడెమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల నుంచి ఎంపిక చేసిన అవార్డు గ్రహీతలతో పాటు వలేటి గోపీచంద్‌కు ఈ పురస్కారం అందజేశారు. అకాడెమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్‌ల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు గోపీచంద్.

వ్యవసాయ జర్నలిస్టుగా 37 సంవత్సరాలు గోపీచంద్ 1986 నుంచి వ్యవసాయ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు శాస్త్ర సాంకేతిక అంశాలను రైతులకు అందజేసేందుకు కృషి చేస్తున్నారు. వార్తలు, వ్యాసాలు, రేడియో కార్యక్రమాలు, టీవీ కార్యక్రమాలు, వ్యవసాయ రంగ వార్తలు కవర్ చేసే వివిధ పత్రికల జర్నలిస్టులకు సమాచారం అందించడం, వ్యవసాయ రంగం నిపుణులు శాస్త్రవేత్తల ఇంటర్వ్యూలు చేయడం.... ఇలా ఏదో ఒక రకంగా రైతులకు శాస్త్ర సాంకేతిక సమాచారాన్ని అందించే పనిలో నిమగ్నమై ఉంటారు గోపీచంద్. వ్యవసాయం అంటే ఆయనకు ఒక మమకారం, పిచ్చి, అదొక వ్యసనం. రైతుల పంట పొలాలకు ఆధునిక సేద్య సమాచారం సమయానుకూలంగా అందించే పనిని ఆయన పట్టుదల, సంకల్పం, త్రికరణ శుద్ధిగా అంకిత భావంతో చేస్తున్నారు. ఆకాశవాణిలో ఈ సంవత్సరం జూన్‌లో ఆయన రిటైర్ కానున్నారు. 1986లో అగ్రికల్చర్ ఎంఎస్సీ పూర్తయిన తర్వాత హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం వ్యవసాయ విభాగంలో ప్రొడక్షన్ అసిస్టెంట్‌గా తాత్కాలిక ప్రాతిపదికన చేరారు. వ్యవసాయ రంగ ప్రముఖులను, శాస్త్రవేత్తలను ఇంటర్వ్యూలు చేయడం, స్క్రిప్ట్ రాయడంతో వ్యవసాయ జర్నలిస్టుగా ఆయన ప్రస్థానం మొదలైంది. ఆ తరువాత 1991

ఫిబ్రవరిలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా హైదరాబాద్ ఆకాశవాణి వ్యవసాయ విభాగంలో పర్మినెంట్ ఉద్యోగం వచ్చింది. పదవ తరగతి వరకు ప్రస్తుతం బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలోని శ్రీవిస్వీకే ఉన్నత పాఠశాలలో, ఇంటర్ 1978-80 మధ్యకాలంలో చీరాల విఆర్ఎస్-వైఆర్ఎన్ కళాశాలలో, ఆ తరువాత బాపట్ల వ్యవసాయ కళాశాలలో 1980-84 వరకు బిఎస్సి అగ్రికల్చర్, 1984-86 వరకు పిజి వ్యవసాయ విస్తరణలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో పూర్తి చేశారు. ఆకాశవాణిలో ఉద్యోగం చేస్తూనే ఉదయం, వార్త, ఆంధ్రజ్యోతి. ఆంధ్రభూమి. సాక్షి దినపత్రికల్లో వ్యవసాయ పేజీలలో అన్నదాత, రైతులోకం. రైతు వాణి, ఆంధ్రప్రదేశ్ పాడిపంటలు, రైతు నేస్తం మాసపత్రికలలో లెక్కకు మించి వ్యాసాలు రాశారు. రైతులకు అవసరమైన సమాచారం సేకరించి రేడియో దూరదర్శన్ లేక వార్తాపత్రికలు వివిధ మాసపత్రిక ద్వారా రైతులకు అందేటట్లు చేయడం ఆయన రోజువారి వ్యాపకం. అందుకోసం ఆయన రకరకాల పేర్లతో పత్రికల్లో వ్యాసాలు రాసేవారు. తనకు పేరు రావాలని కాక రైతులకు సమాచారం అందించాలని లక్ష్యంతో పని చేశారు. ఉదయం, ఆంధ్రజ్యోతి, వార్త దినపత్రిక ఎడిట్ పేజీలలో కూడా వ్యవసాయ అనుబంధ రంగాల గురించి విశ్లేషణ, వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 1991 నుంచి కొన్ని సంవత్సరాల పాటు ఉదయం దినపత్రికలో పలు రకాల పేర్లతో వ్యాసాలు రాశారు. వారి "దంకేల్ ఒప్పందం మన రైతుకు మరణ శాసనం" అనే పేరుతో ఆయన రాసిన వ్యాసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చర్చకు రావడం రైతుల పక్షాన శాసనసభ తీర్మానం చేయడం జరిగింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు అటువంటి సందర్భాలు కోకొల్లలు. వ్యవసాయ రేడియో ప్రతినిధిగా వారు చెప్పలేనివి అగ్రి బ్యూరోల ద్వారా పలు పత్రికలలో వచ్చేలా చూసి రైతుల పక్షాన ఉండడం వారికి పరిపాటి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తేజ టీవీ ద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రసారం చేసిన రైతు మిత్ర కార్యక్రమానికి పరోక్షంగా సహాయ సహకారాలు అందించడంతోపాటు విజయవంతం కావడంలో తీవ్రంగా శ్రమించారు. వారు చదువుకున్న బాపట్ల వ్యవసాయ కళాశాల ప్లాటినం జూబ్లీ నేపథ్యంలో కళాశాల 75 సంవత్సరాల చరిత్రను 'ఒక నేల అనేక ఆకాశాలు'గా ఆ కళాశాల సాక్షిగా వివిధ రంగాలలో ఎదిగిన వేలాది మందితో ఒక 200 మంది జీవన రేఖలను ఈ తరానికి స్ఫూర్తిదాయకంగా అందించే ప్రయత్నంలో భాగంగా 'వెలుతురు తోవలు', 'వెలుగు పూలు', 'వెలుగు దివ్వెలు' పుస్తకాలుగా తీసుకురావడం ఒక గొప్ప విషయం. తక్కువ మాట్లాడుతూ నమ్మిన పని పూర్తి చేసే వరకు నిశ్శబ్దంగా ఎటువంటి హంగు, ఆర్భాటం లేకుండా సాగిపోయే వ్యక్తి అని చెప్పవచ్చు. వారు చెప్పుకోకపోవచ్చు గాని అనేకసార్లు వారు అందించిన అంశాలే పలు దినపత్రికల్లో పతాక శీర్షికలు అయ్యాయి. మరికొన్నిసార్లు కథనాలు అయ్యాయి. అంతేకాదు ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖతోపాటు భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిశోధనా సంస్థలు నిర్వహించే పత్రికా సమావేశాల్లో ఉన్నతాధికారులు అంతా ఒక్కసారి రేడియో గోపీచంద్ వచ్చారు అని అనకుండా వ్యక్తిగతంగా పలకరించకుండా ఉండకపోవడం అరుదుగా కనిపించే దృశ్యం. వ్యవసాయ విద్య చదువుకోవడంతో వచ్చిన పరిచయాల వల్లనేమో తెలియదు, వారికి ఉన్న వ్యక్తిగత పరిచయాలతో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్, నాబార్డ్ చైర్మన్, వ్యవసాయ ధరల నిర్ణాయక చైర్మన్ ఇలా ఎందరినో ఆకాశవాణికి రప్పించి పరిచయం చేశారు. ఇలాంటివి ఎన్నో. డాక్టర్ ఐ వి సుబ్బారావు స్మారక కమిటీ పేరుతో వ్యవసాయానికి సంబంధించిన పలు పనులు అన్నీ తానే నిర్వహిస్తూ ఉంటారు. వ్యవసాయ పాత్రికేయ రంగంలో కృషి చేసిన వారికి తొలిసారిగా అవార్డుతో పాటు నగదు బహుమతి ఇచ్చి కొత్త ప్రయోగం చేశారు. దానిని రైతు నేస్తం వారు ప్రతి సంవత్సరం పండుగలా చేసే సంప్రదాయానికి పునాది వేశారు. రైతులకు సమాజంలో ఒక గౌరవం, హోదా తీసుకురావడం కోసం అదేవిధంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులకు ఒక గౌరవం కల్పించడం కోసం ఆయన పడుతున్న తపన ఎనలేనిది. త్వరలో ఒక ప్రామాణిక వ్యవసాయ పదకోశం తెచ్చే ప్రయత్నంలో ఉన్నారు గోపీచంద్.

# జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి అందరూ ఐక్యంగా పోరాడాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాతాడ నవీన్ రాజు పిలుపునిచ్చారు. పెద్దాపురంలోని స్థానిక టీటీడీసీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ పెద్దాపురం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాలు డివిజన్ అధ్యక్షులు ఎండి అధికారి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా నవీన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. యాజమాన్యాల నుంచి ఎటువంటి వేతనాలు లేకపోయినా ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారిదిగా నిలుస్తూ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అటువంటి జర్నలిస్టులకు సమస్యలు వస్తే అటు యాజమాన్యాలు ఇటు ప్రభుత్వం కూడా పట్టించుకోక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్ని సమస్యలున్నా ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ గా అండగా ఉంటూ అనేక మందికి ఆర్థిక సహాయాలతో పాటు అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో పని చేసిన జిల్లా కలెక్టర్ ముద్రడ రవిచంద్ర ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలను అందించడం జరిగిందన్నారు. 6 సంవత్సరాల పాటు జరిగిన ఆ కార్యక్రమం నేడు జరగడంలేదని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వచ్చే వరకూ పోరాడుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్కె మున్నీ, వి. నానాజీ, ఎం. లక్ష్మణ్, త్రినాధ్, సత్య, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.




**నియోజక వర్గ నూతన కమిటీ**

పెద్దాపురం నియోజకవర్గ ఎ పీ డబ్ల్యూ జే ఎఫ్ నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా ఎస్ ఎల్ రెడ్డి , బొడ్డు రామారావు, గౌరవ అధ్యక్షులుగా అలమండ రంగనాథ స్వామి (రమేష్), ఉపాధ్యక్షులుగా మంచె సత్తిరాజు, సిద్దు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేంద్ర, సహాయ కార్యదర్శులుగా అశోక్, వీరబాబు, కోశాధికారిగా ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా కే భాస్కర చౌదరి, ఆర్ రాజేంద్ర ప్రసాద్, జి.రవిబాబు, ఆలమండ ప్రసాద్, ఈశ్వరరావు, కోటి, బాలు, అప్పరలు ఎన్నికయ్యారు.



# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ ధ్యేయం




రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నిర్విరామంగా కృషి చేస్తోందని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు పేర్కొన్నారు. గాజువాకలోని ఒక హెూటల్ లో జరిగిన గాజువాక యూనిట్ సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గాజువాక యూనిట్ గౌరవ అధ్యక్షుడు, నగర శాఖ ఉపాధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షుడు పి. నారాయణ్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తొలుత జర్నలిస్ట్ సంఘం నాయకుడు కోయిలాడ పరశురాం స్వాగతం పలికారు. పితాని సూర్య ప్రసాద్ గాజువాక ప్రాంతంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇక్కడ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ఐక్యంగా వుంటూ గాజువాక జర్నలిస్టులు రాష్ట్రం లోనే ఆదర్శ ప్రాయంగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా జి. ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓను తాము వ్యతిరేకిస్తున్నామని కమిటీలలో జర్నలిస్ట్ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను ఉపయోగించుకోవడంలో చైతన్యవంతం కావాలని ఆయన జర్నలిస్టులకు హితవు పలికారు. కొవిడ్‌తో మరణించిన జర్నలిస్టు కుటుంబసభ్యులు కేంద్రప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కుటుంబాలు ఈ పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని వేళలా తాము అందుబాటులో వుంటూ వారికి అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. నగర అధ్యక్షుడు పి. నారాయణ్ మాట్లాడుతూ గాజువాక జర్నలిస్టులు ఐక్యతకు మారు పేరుగా ఉంటారని ప్రశంసించారు. ఈ ప్రాంతంలో జర్నలిస్టుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవళేశ్వరపు రవికుమార్ మాట్లాడారు. జర్నలిస్టులు ఖాజా, రామకృష్ణ తదితరులు స్థానిక సమస్యలను పెద్దలకు వివరించారు. యూనియన్ నేతలు ఆంజనేయులు, గంట్ల శ్రీనుబాబు, నారాయణ్ లను పితాని సూర్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు జి. శ్రీనివాస్, గాజువాక ప్రాంత సీనియర్ జర్నలిస్టులు నారాయణరావు, ఎన్.ఎస్.ఆర్. గుప్తా, శశి, శేషు, బత్తిన రాజు, గౌతమ్, సురేష్, దాస్, రమేష్, శారద, అప్పలరాజు, చిన్న, దొడ్డి కృష్ణ, గోవింద్, కసిరెడ్డి రమణ, లీలా ప్రసాదు, వసంత్, జాన్ వరబాబు, రామచంద్ర, సునీల్, జి. రాజు, అచ్యుత్, పరమేష్, శంకర్, బాలు, కె. దాసు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





**కాకినాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పిఠాపురం సీనియర్ జర్నలిస్టు 10టివీ గీసాల లోవరాజు సతీమణిని పరామర్శించి వివరాలు తెలుసుకున్న ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి .ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ తదితరులు**



# విడియో జర్నలిస్టు కుటుంబానికి మంత్రి ఆర్థికసాయం

అనకాపల్లిలో ఇటీవల మృతి చెందిన మెట్రో టీవీ వీడియో జర్నలిస్ట్ బోనుల చిన్న కుటుంబాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ పరామర్శించారు. ముందుగా చిన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లార్పించారు అనంతరం చిన్న భార్య ప్రియ, కుమారుడు హర్షిత్ రామ్, చిన్న తల్లి లక్ష్మమ్మతో మాట్లాడారు. కష్టపడి పనిచేసే తత్వం కలిగిన చిన్న చిన్న వయసుల్లో దూరం కావడం విచారకరమన్నారు. చిన్న కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వున్నా తనను కలవ వచ్చునని పేర్కొన్నారు. చిన్న కుటుంబం ఆర్థిక పరిస్థితి గురించి బ్రాడ్కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఈరోతి ఈశ్వరరావు మంత్రికి వివరించారు. అనంతరం చిన్న భార్యకు ఆర్థిక సహాయంగా 50వేల రూపాయలు అందించారు.

# చరిత్రలో చెరపరానిది జర్నలిజం పాత్ర

## సమాచార శాఖ మంత్రి వేణుగోపాల కృష్ణ

పాత్రికేయ వృత్తి ఎంతో నిబద్ధత కలిగి సమాజంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడంలో చురుకైన పాత్ర పోషించదగినిదిగా ఉండాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజమండ్రిలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో సి.రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో 'జర్నలిజంలో డిప్లొమా కోర్సు' కు సంబంధించి నోటిఫికేషన్‌ను మంత్రి విడుదలచేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పట్టణ - గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంచడం, జర్నలిజంలో విద్యార్హత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేయడంలో భాగంగా జర్నలిజంలో డిప్లొమా కోర్సు రూపొందించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. జర్నలిజంలో డిప్లొమా కోర్సును ఈ సంవత్సరం (2023) నుంచి ప్రారంభించడం జరుగుతోందని, కరెస్పాండెన్స్ విధానంలో (ఆన్ లైన్) క్లాసులు నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

ముఖ్యంగా సమాజంలో గౌరవించే విధంగా జర్నలిస్టుల పాత్ర ఉండాలని కోరారు. సమాజానికి మేలు చేసే విధంగా పాత్రికేయులు సమాజ హితం కోసం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. చరిత్రలో చెరపరానిది జర్నలిజం పాత్ర అనడంలో ఎటువంటి సందేహం లేదని, విలువలతో జర్నలిస్టులు వ్యవహరించాలని మంత్రి సూచించారు. చైతన్య సమాజ నిర్మాణం కోసం పాటు పడిన కందుకూరి వీరేశలింగం పంతులు పుట్టినగడ్డ పై ఈ కోర్సుకి నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా అరుదైన సందర్భం తనకు దక్కిన అదృష్టంగా మంత్రి వేణుగోపాల్ పేర్కొన్నారు, జర్నలిస్టులతో పాటు జర్నలిజం పై ఆసక్తి ఉన్న యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కోసం జర్నలిజం డిప్లొమా కోర్సు ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి అన్నారు.

### జర్నలిస్టులకు అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పై మంత్రి

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ 8699 మంది జర్నలిస్టులు వారి కుటుంబాలకు చెందిన ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందచేశామని మంత్రి సిహెచ్. వేణుగోపాల్ అన్నారు. తద్వారా వారిపై ఆధారపడిన 26,700 మంది కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత ప్రయోజనం చేకూరుస్తున్నామని తెలిపారు. వైద్య పరంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు 210 విభాగాల్లో వైద్య సేవలు అందించడం వలన రు. 2.70 కోట్లు మేర చెల్లింపులు చెయ్యడం ద్వారా సుమారు 2700 మంది లబ్ది పొందినట్లు తెలిపారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా కోర్ ఆపరేషన్ ద్వారా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. సి రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో 'జర్నలిజం లో డిప్లొమా కోర్సు' కోసం నాగార్జున యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నామని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నామని ప్రకటించారు. వెబ్ సైట్ నుండి దరఖాస్తులు డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. జర్నలిజం వృత్తి చాలా ఛాలెంజ్ తో కూడిన వృత్తి అని పేర్కొన్నారు. ఫీజుగా జర్నలిస్టులకు 1500 రూపాయలు, జర్నలిజం పట్ల అభిరుచి కలిగిన ఇతరులకు 2000 రూపాయలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రెస్ సెక్రటరీ, ప్రెస్ అకాడమీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పేర డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మాత్రమే ఫీజు చెల్లించాలని కోరారు. జర్నలిస్టులకు ఇంటర్మీడియేట్, ఇతరులకు డిగ్రీ కనీస విద్యార్హత ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు ఏ ఆర్ వి సత్యనారాయణ మూర్తిని, చిరుకూరి సాయి బాబా లను మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావులు పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపి ప్రెస్ అకాడమీ అకడమిక్ డైరెక్టర్ ఎల్. వి కృష్ణా రెడ్డి, కార్యదర్శి బాల గంగాధర్ తిలక్, ఓ ఎస్ డి.. ఎస్. శ్రీనివాస్ జీవన్, రాజమండ్రి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారధి పాత్రికేయులు పాల్గొన్నారు.



# కార్మిక శాఖ మంత్రికి ఫెడరేషన్ వినతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లను జారీ చేసే కమిటీలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజెఎఫ్)కు ప్రాతినిత్యం కల్పించాలని ఏపీడబ్ల్యుజెఎఫ్ ఇచ్చిన పిలుపులో భాగంగా కర్నూలులో వాల్మీకి మహాసభకు హాజరయిన కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు ఏపీడబ్ల్యుజెఎఫ్ బృందం వినతిని అందించారు.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ నగర కార్యదర్శి నాగేంద్ర, సహాయ కార్యదర్శి శ్రీరాములు, జిల్లా నాయకులు చంద్ర మోహన్, రాజశేఖర్ నాయుడు, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, రమేష్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన నాటి నుంచి ఏర్పాటైన అక్రిడిటేషన్ కమిటీలలో ఏపీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిత్యం ఉన్నదని అతిపెద్ద సంఘంగా రాష్ట్రంలో వేలమంది జర్నలిస్ట్ సభ్యులతో రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల్లో జిల్లా, నియోజకవర్గ కమిటీలతో ఫెడరేషన్ పని చేస్తుందన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసే కమిటీలకు సంబంధించి మార్చి 31 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ విడుదల చేసిందని ఆ అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టు సంఘ ప్రాధాన్యం ఉండడం తప్పనిసరి అని భావిస్తున్నామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజెఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చర్చించి మాట్లాడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు శ్రీరామ్, మధు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో విలేకరిపై దాడి

అనకాపల్లి జిల్లా కొత్తూరుకి చెందిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీశెట్టి సత్యవతి కుమారుడైన బీసెట్టి జగన్ అనుచరులు శారద నగర్‌లో గల విజయ్ పబ్లిక్ స్కూల్ వద్ద దూరదర్శన్ టీవీ ఛానల్ రిపోర్టర్ శ్రీనివాస్ పై గొల్లవిల్లి గణేష్, దాడి కిషోర్ అనే వ్యక్తులు దాడి చేసి చంపే ప్రయత్నం చేశారు. కొత్తూరు పంచాయతీలో జరిగే అక్రమాలపై ప్రముఖ దినపత్రికలలో వార్తలు ప్రచురితమవుతున్నాయి దీనికి శ్రీనివాసే కారణమని బీసెట్టి జగన్ కక్ష పెంచుకొని తన అనుచరులతో దాడి చేయించాడని దూరదర్శన్ టీవీ ఛానల్ రిపోర్టర్ శ్రీనివాస్ అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్‌కు మద్దతుగా అనకాపల్లి జర్నలిస్టులు నిలిచారు.



# ఎమ్మెల్యేకు ఫెడరేషన్ వినతి

అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ నాయకులు నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్‌ను కలిసి ఫెడరేషన్‌కు అక్రిడిటేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, నర్సీపట్నంలో జర్నలిస్ట్ హౌసింగ్ కాలనిలో రోడ్లు, విద్యుత్, ప్రభుత్వం జర్నలిస్టులకు గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఫెడరేషన్‌కు అక్రిడిటేషన్ కమిటీలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే హౌసింగ్, రోడ్లు, విద్యుత్ కు సంబంధించి అధికారులను పిలిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు ఆయనకు ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆయనను కలిసినవారిలో ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, ఉమ్మడి విశాఖ జిల్లా ఎపిబిజెఎ రూరల్ అధ్యక్షులు పి. నాయుడు బాబులు ఉన్నారు.




**జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరడంతో పాటు అక్రిడిటేషన్ కమిటీలో ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ నియోజకవర్గ ఫెడరేషన్ నాయకుల ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన దృశ్యం**




# ఢిల్లీ వీధులలో కదం తొక్కిన ఎపిడబ్ల్యుజెఎఫ్

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో ఢిల్లీ నగర చేపట్టిన నిరసన ర్యాలీకి దేశ వ్యాప్తంగా స్పందన లభించింది. జాతీయ మీడియా సైతం ఎపిడబ్ల్యుజెఎఫ్ చేపట్టిన నిరసన ర్యాలీకి స్పందించి జర్నలిస్టుల సమస్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడి దృష్టికి తీసుకెళ్ళటం జరిగింది. ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ప్రజాసంఘాలు సిఐటియు, ఆల్ ఇండియా కిసాన్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాలు చేపట్టిన భారీ ప్రదర్శనలకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్ ) నాయకులు ఆకుల వెంకటనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ప్రదర్శన మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఆకుల వెంకటనారాయణ జాతీయ మీడియాతో ఢిల్లీ నగర వీధులలో మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించటంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మీడియాను తనకు అనుకూలంగా మార్చుకుని ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ ప్రభుత్వం నిలువుదోపిడి చేస్తున్నదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎత్తి చూపిన మీడియా పై మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా పై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ జర్నలిస్టులకు కనీస వేతనం, రిటైర్డు జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. వేజ్ బోర్డు ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, పెండింగ్ అక్రిడిటేషన్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో జర్నలిస్టు నాయకులు వి.రవిశేఖర్‌రాజు, ఎం.శ్రీనివాసరావు, అరిగెల శ్రీనివాసరావు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో డిప్లొమా కోర్సు

గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంచడం లక్ష్యంగా సి. రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి జర్నలిజంలో డిప్లొమా కోర్సు ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తోందని చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. జర్నలిజంలో డిప్లొమా కోర్సు ఏర్పాటుపై ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం జర్నలిజం విభాగంతో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరు నెలల వ్యవధితో కూడిన ఈ డిప్లమోకు సంబంధించిన సిలబస్ ను ఇప్పటికే రూపొందించడం జరిగిందన్నారు. మూడు సంవత్సరాలు అనుభవం వుండి ఇంటర్ విద్యార్హత కలిగిన జర్నలిస్టులు ఈ డిప్లొమా కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆయన తెలిపారు. డిగ్రీ విద్యార్హత కలిగిన ఇతరులు కూడా ఈ డిప్లొమాకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంత విలేకరులు జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేసుకోవడం ద్వారా తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో బాటు విద్యార్హతను పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ డిప్లొమా కోర్సు ఆన్‌లైన్ విధానంలో అందచేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు నిర్వహించడం, డిప్లమా సర్టిఫికెట్ ఇవ్వడం వంటి అకడమిక్ అంశాలను నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం నిర్వహిస్తుందన్నారు.

**సెంట్రల్ యూనివర్సిటీ స్థాయికి ఎదగాలి**

నాగార్జున యూనివర్సిటీ అకాడమిక్‌గా ప్రతిష్ఠాత్మక కోర్సులతో ఉన్నత విద్యని మధ్య కోస్తా జిల్లాల పేద విద్యార్థులకు అందిస్తోందని ఆయన ప్రశంసించారు. పలువురు లబ్ద ప్రతిష్టులైన ప్రముఖులు ఈ యూనివర్సిటీ నుంచి ఉన్నత విద్య అభ్యసించి ప్రముఖ స్థానాలను పొందగలిగారన్నారు. నాగార్జున విశ్వ విద్యాలయం సెంట్రల్ యూనివర్సిటీ స్థాయికి ఎదగాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిజం డిప్లమో కోర్సు ప్రారంభించడంలో నాగార్జున యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నందుకు చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అకడమిక్ అంశాల్లో తమ యూనివర్సిటీ జర్నలిజం విభాగం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ యూనివర్సిటీ లో జర్నలిజం కోర్సు అభ్యసించిన విద్యార్థులు పలు ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చేరారని ఆయన తెలిపారు. జర్నలిజం డిప్లమా కోర్సు ఏర్పాటుకు సంబంధించిన "మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్"(ఎం.ఓ.యూ.) పై ప్రెస్ అకాడమీ సెక్రటరీ ఎం. బాలగంగాధర్ తిలక్, నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. బి. కరుణ సంతకాలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు, నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌ల సమక్షంలో ఒప్పంద పత్రాల్ని ఒకరికొకరు అంద చేసుకున్నారు. నాగార్జుననగర్, గుంటూరు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రంలో జర్నలిజం విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు డాక్టర్ జి.అనిత, అధ్యాపకులు డాక్టర్ మధు బాబు, డాక్టర్ మాణిక్యరావు, ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రెస్ అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిడిఎ ఖండన

వార్తల విశ్వసనీయత నిగ్గుతేల్చే అధికారం కేంద్ర ఐటి ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసే నిజనిర్ధారణ కమిటీకి అప్పగించడాన్ని ఎన్‌బిడిఎ తప్పు పట్టింది. సహజ న్యాయ సూత్రాలను పాటించకుండా ప్రభుత్వాలను విమర్శించే వార్తలను తొలగించడం భావప్రకటనా స్వేచ్ఛను నియంత్రించడంగానే పరిగణిస్తున్నామని ఈ వైఖరిని విడనాడాలని నేషనల్ బ్రాడ్‌కాస్టర్స్ అసోసియేషన్ కోరింది.

# గొంతు నొక్కుతున్న గోడీ మీడియా

- వి.బి. పరమేశ్వరన్

అదానీ కంపెనీలకు, మీడియాకు మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలే ఈ వార్తను కప్పిపెట్టడానికి ప్రధాన కారణమని 'న్యూస్ లాండ్రీ' ప్రచురించిన నివేదిక వెల్లడిస్తోంది. అర్థబలాన్ని ఉపయోగించి అదానీ కంపెనీకి వ్యతిరేకమైన వార్తలను అడ్డుకోవడంలో విజయం సాధించారు (అదానీ కంపెనీల గురించి ఇంతకు ముందు చెప్పినట్లు భారీ ప్రకటనలు ఇస్తున్నారు). ఇప్పుడు మీడియా మునుపటిలా అదానీ, ఇతర అనేక కార్పొరేట్లకు వ్యతిరేకంగా వార్తలు ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. దీనికి రకరకాల కారణాలున్నాయి. అందులో ఒకటి నేడు మీడియా ఎక్కువగా కార్పొరేట్ల చేతిలో వుంది. నయా ఉదారవాద యుగంలో, వార్తా ప్రయోజనాల కంటే యజమానుల ప్రయోజనాలే ప్రధానంగా తయారైనాయి. భారతదేశంలో కార్పొరేట్లు, అతివాద హిందూత్వ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేతులు కలిపి ముందుకు సాగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే అదానీ కుంభకోణం గురించిన వార్తలను ఈ మీడియా ప్రచురించదు. రెండవది, మీడియా కార్పొరేట్ల మధ్య 'రహస్య ఒప్పందం' కూడా కార్పొరేట్ వ్యతిరేక వార్తలను అందించకుండా మీడియాను నిరుత్సాహపరుస్తున్నది. మీడియాను లొంగదీసుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రధానంగా ఐదు పనులు చేస్తోందని క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ అంటున్నారు. ప్రభుత్వాన్ని, అధికార పార్టీని విమర్శించే మీడియాకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలను తిరస్కరించడం అందులో ఒకటి. మీడియాకు సంబంధించి ప్రకటనలు లేకపోతే మనుగడ లేదు. ప్రభుత్వ ప్రకటనలే మీడియాకు ప్రధాన ఆర్థిక వనరు. అది పూర్తిగా ఆగిపోతే మీడియా ప్రభుత్వాన్ని పొగడడం మినహా మరో మార్గం వుండదన్నది మోడీ సర్కార్ లెక్క.

కార్పొరేట్ మీడియా సంస్థలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య మంచి సామరస్యం ఉందన్న వాస్తవాన్ని ఇటీవలి పరిణామాలు వెల్లడి చేస్తున్నాయి.

అదానీ అవినీతి బాగోతానికి సంబంధించిన కొన్ని విషయాలను అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ జనవరి చివరి వారంలో బయటపెట్టింది. ప్రపంచంలోకెల్లా అత్యంత ధనిక కార్పొరేట్‌గా అవతరించేందుకు అదానీ కంపెనీలు షేర్ ధరలు పెంచాయన్నది అందులో కీలకమైన అంశం. దీంతో అదానీ పతనం మొదలైంది. ఇది ప్రపంచ మీడియాలో పతాక శీర్షికలకెక్కగా, భారత మీడియా మాత్రం సాధారణ వార్తకు మించిన ప్రాధాన్యత ఇవ్వలేదు. మరోవైపు అదానీ ఒక్కరోజులో రెండు పూర్తి పేజీ ప్రకటనలు ప్రచురించి మీడియాను ప్రభావితం చేశాడు. కొన్ని జాతీయ వార్తాపత్రికలైతే హిండెన్‌బర్గ్ కథనాన్ని మొదటి పేజీలో ఇవ్వనేలేదు. ఇలాంటి వార్త బయటికి వచ్చినప్పుడు దీనికి కొనసాగింపుగా మరిన్ని పరిశోధనలు, బ్రేకింగ్ స్టోరీలు వస్తాయని నాలాంటి పాఠకులు భావించారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిన దేశంలోని అత్యంత సంపన్నుడు కుప్పకూలడం అనేది జాతీయ మీడియాకు పెద్ద వార్తగా కనిపించలేదు.

దీన్ని కేవలం ఒక వ్యాపార సామ్రాజ్య పతనంగా మాత్రమే చూడలేం. భారత ప్రధాని నరేంద్ర మోడీ నీడలో ఎదిగిన వ్యాపారవేత్త అదానీ. అందువల్ల ఆ తర్వాత కూడా ఈ వార్తల తదుపరి అంశాలను ఇవ్వడానికి, అసలు నిజానిజాలను బయటకు తీసుకురావడానికి ఏ మీడియా సంస్థా ఇష్టపడలేదు. ఈనాడు భారతీయ మీడియా అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల పనిని విచారించడానికి భయపడుతోంది. అధికారులను ఇబ్బంది పెట్టే ప్రశ్నలు అడగకుండా మీడియా అనేక జాగ్రత్తలు తీసుకుంటోంది. మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ అన్నట్టు ఇండియాలో పరిశోధనాత్మక జర్నలిజానికి తెర పడిందా అన్న అనుమానం వచ్చే పరిస్థితి ఏర్పడింది. మీడియా మౌనానికి కారణం ఏమిటి ?

ప్రధాన జాతీయ వార్తాపత్రికలకు అనేక కంపెనీలలో వాటాలున్నాయి. అలాంటి కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఈ మీడియా ఎలాంటి వార్తలను ప్రచురించదనేది గ్యారెంటీగా చెప్పవచ్చు.

'మోడీస్ ఇండియా - హిందూ నేషనలిజం అండ్ ది రైజ్ ఆఫ్ ఎత్నిక్ డెమోక్రసీ' అనే పుస్తకంలో...ప్రజాస్వామ్యం యొక్క నాల్గవ స్తంభం కార్యనిర్వాహక వ్యవస్థకు సహ స్తంభంగా ఎలా మారిందో క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ వివరించారు. ప్రధాన స్రవంతి మీడియా 2002 గుజరాత్ అల్లర్లలో మోడీ పాత్ర గురించి చెప్పడానికి కొంత సుముఖంగా ఉంది. ప్రధానిగా తాను ఏం చెబితే అది వినడం, ప్రశ్నలు వేయకపోవడం మోడీ విధానం. తాను చెప్పాలనుకున్నది 'మన్ కీ బాత్' ద్వారా, ట్విట్టర్ ద్వారా చెప్పే విధానం మోడీది.

వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కూడా ఎన్‌డిఎ సమావేశం ముగిసిన తర్వాత, ముఖ్యమైన క్యాబినెట్ సమావేశాల తర్వాత మీడియాను కలుస్తుండేవారు. అయితే ఇప్పుడు ఢిల్లీ జర్నలిస్టులకు ప్రధాని మోడీ విలేకరుల సమావేశానికి హాజరైన అనుభవం లేదు. అలాగే మాజీ ప్రధానులందరూ విదేశాలకు వెళ్లేటప్పుడు జర్నలిస్టులను తమ వెంట తీసుకెళ్లేవారు. విమానంలో ప్రధాని మీడియా సమావేశం ఏర్పాటు చేసేవారు. కానీ మోడీ ప్రధాని అయ్యాక ఇవేవీ జరగడంలేదు.

కోవిడ్ రాకతో పార్లమెంట్ లోకి మీడియా ప్రవేశంపై ఆంక్షలు విధించారు. మీడియాను లొంగదీసుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రధానంగా ఐదు పనులు చేస్తోందని క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ అంటున్నారు. ప్రభుత్వాన్ని, అధికార పార్టీని విమర్శించే మీడియాకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలను తిరస్కరించడం అందులో ఒకటి. మీడియాకు సంబంధించి ప్రకటనలు లేకపోతే మనుగడ లేదు. ప్రభుత్వ ప్రకటనలే మీడియాకు ప్రధాన ఆర్థిక వనరు. అది పూర్తిగా ఆగిపోతే మీడియా ప్రభుత్వాన్ని పొగడడం మినహా మరో మార్గం వుండదన్నది మోడీ సర్కార్ లెక్క.

మీడియాను లొంగదీసుకోడానికి మరొక మార్గం ఏమిటంటే సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించి దాడులు నిర్వహించడం. కోవిడ్-19 రెండవ వేవ్ సమయంలో ప్రముఖ హిందీ వార్తాపత్రిక దైనిక్ భాస్కర్ ఒక ఫొటోను ప్రచురించిన మరునటి రోజే ఇ.డి ఆ సంస్థ కార్యాలయాన్ని సందర్శించింది. దీంతో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు తగ్గుముఖం పట్టాయి. ఇక చివరగా తమిళనాడులో బీహారీలను వేటాడుతున్నారని నకిలీ వార్తలు ఇచ్చి బిజెపికి సహకరించిన ప్రధాన మీడియా సంస్థల్లో ఇదీ ఒకటి.

ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్న 'న్యూస్ క్లిక్' అనే వెబ్ పోర్టల్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ ఇల్లు, కార్యాలయంపై ఇ.డి దాడులు చేసింది. 114 గంటల పాటు ఇంటిని సోదా చేశారు. ఒక రోజుకు పైగా కార్యాలయాన్ని ముట్టడించగా, ఐదు రోజులు ఇంటిని ముట్టడించారు. అప్పుడు ఏమీ దొరకలేదు. ఇతర మీడియాలకు భిన్నంగా 'న్యూస్ క్లిక్' ఇప్పటికీ బిజెపి వ్యతిరేక వేదికగానే నిలుస్తోంది. ఎన్‌డిటీవీ కార్యాలయంపై కూడా దాడి చేశారు.

ప్రచురించడానికి, ప్రసారం చేయడానికి తాత్కాలికంగా అనుమతిని నిరాకరించడం ద్వారా మీడియాను కట్టడి చేయడం మరొక పద్ధతి. ఒకానొక సమయంలో, ఢిల్లీ అల్లర్లను నివేదించిన విధానాన్ని విమర్శించినందుకు ఏషియా నెట్, మీడియా వన్ ప్రసార అనుమతి నిరాకరించబడింది. ఏషియా నెట్ క్షమాపణ చెప్పిన తర్వాతే ప్రచురించడానికి అనుమతి లభించింది. ఆ తర్వాత మీడియా ఒన్‌కి కూడా అదే అనుభవం ఎదురైంది. ఆఖరికి మీడియా ఒన్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చేందుకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పుల్వామా దాడిలో ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడిన ఎన్‌డిటివి కి ప్రసార అనుమతి కూడా నిరాకరించబడింది.

జర్నలిజాన్ని సీరియస్‌గా తీసుకునే జర్నలిస్టులను బహిష్కరించేలా వార్తాపత్రిక యాజమాన్యాలను ప్రభావితం చేయడం మోడీ ప్రభుత్వం అనుసరించిన మరో పద్ధతి. అందుకు అనేక ఉదాహరణలు చెప్పవచ్చు. 'ఔట్ లుక్' వారపత్రిక సంపాదకుడు రూబెన్ బెనర్జీని తొలగించడం అందులో ఒకటి.

కోవిడ్ రెండవ వేవ్ సమయంలో

ఔట్ లుక్ వీక్లీలో 'మిస్సింగ్' పేరుతో కథనం విడుదలైంది. మే 2021లో ప్రచురించబడిన ఈ కవర్ స్టోరీ, వ్యాధి వ్యాప్తిని నిరోధించడంలో, వ్యాధి సోకిన వారికి చికిత్స చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చాటి చెప్పింది. మోడీ ప్రభుత్వ వాదనలు బూటకమని ఈ కథనం రుజువు చేసింది. సహజంగానే ఈ కవర్ స్టోరీ మోడీ ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రూబెన్ బెనర్జీ ఎడిటర్ పదవిని కోల్పోయారు.

ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్‌లో బాలికపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేసి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని దాచిపెట్టిన పైశాచిక చర్యను ప్రపంచానికి బట్టబయలు చేసిన ఇండియా టుడే టెలివిజన్ తనుశ్రీ పాండే కూడా ఉ ద్యోగం కోల్పోయారు.

మీడియాను భయపెట్టడానికి, లొంగదీసుకోవడానికి ప్రభుత్వం...విమర్శనాత్మక జర్నలిస్టులను అరెస్టు చేయడం, చిత్రహింసలు పెట్టడం కూడా చూస్తున్నాం. అల్ట్ న్యూస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మలయాళీ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్, కమ్యూనిజం కంబాట్ ఎడిటర్ మహమ్మద్ జుబేర్, తీస్తా సెతల్వాద్, హత్రాస్‌లో జరిగిన ఘటనను నివేదించేందుకు వెళ్లిన మనన్ గుల్జార్‌తో సహా కాశ్మీర్ లోని కొందరు జర్నలిస్టులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఏడాదిన్నర తర్వాత సిద్ధిక్ కప్పన్ జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు జుబేర్ మూడు వారాలకు పైగా జైలు జీవితం గడిపారు. తీస్తా జైలు నుంచి బయటకు రావడానికి కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. 2014 నుంచి ఇప్పటి వరకు 100 మందికి పైగా జర్నలిస్టులను అరెస్టు చేశారు. దాదాపు 40 మంది జైలులో ఉన్నారు.

ది వైర్ ఎడిటర్, కారవాన్ మాజీ ఎడిటర్ సిద్ధార్థ్ వరదరాజన్, మలయాళీ జర్నలిస్టు వినోద్ కె జోస్, రాణా ఆయూబ్‌తో పాటు పలువురిపై దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. దీంతో చాలా మంది మీడియా వారు మౌనంగా వుండిపోవాల్సి వచ్చింది. బిజెపికి, మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా లేని వార్తలు, కథనాలు, విశ్లేషణలను న్యూస్ డెస్క్ నుంచి మినహాయించే పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా తమంతట తాము సెన్సార్ విధించుకోవడం జర్నలిజానికి అతి పెద్ద ముప్పు.

ఈ నేపథ్యంలో ప్రతిపక్షాల వాణిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ఇందుకు కొన్ని పరిమితులు ఉన్నాయన్నది తెల్సిన విషయమే. అదే సమయంలో కొన్ని అతిశయోక్తులు, తప్పుడు సమాచారం ప్రచారం చేయబడుతోంది. అయితే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా అనేవి ప్రతిపక్ష పాత్రలో సానుకూల పాత్ర పోషిస్తున్నాయి. అధికార పార్టీ, ప్రభుత్వం సృష్టించిన అనేక నకిలీ వార్తలను అవి బహిర్గతం చేస్తుంటాయి. మోడీ ప్రభుత్వం వాటి నోరు మూయించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఐటీ రూల్ 2021ని సవరించడం అందులో భాగమే. పిఐబి నకిలీ వార్తలుగా నిర్ధారించినవి పూర్తిగా తొలగించబడతాయి. ఆకాశవాణి, దూరదర్శన్ అందించే వార్తలను పూర్తిగా సెన్సార్ చేయడంలో భాగంగా పిటిఐ ఏజెన్సీని మినహాయించి ఆర్ఎస్ఎస్ వార్తా సంస్థ హిందుస్థాన్ సమాచార్‌తో ఒప్పందం కుదిరింది. భారతీయ మీడియా అక్షరాలా గోడీ మీడియాగా మారిపోయింది. ఈ మీడియా కాషాయీకరణ భారత ప్రజాస్వామ్యాన్ని కూడా నాశనం చేస్తుందనడంలో సందేహం లేదు.

('పేట్రియాట్ వీక్లీ' నుండి)

## పాలకొల్లులో పత్రికా విలేకరిపై దుండగల దాడి

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పచారి సరుకులు కోసమని పత్రికా విలేకరి నాని కిరాణా కొట్టుకు వెళ్ళి సరుకులు కొనుగోలు చేస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు యువకులు విలేకరి నానిపై దాడి చేశారు. ఆ ఇద్దరు యువకుల్ని పట్టుకునే లోపే పారిపోయారు. ఆ ఇద్దరిలో ఒకరు గంజాయి మత్తులో ఉండి విలేకరి నాని పై దాడికి ప్రయత్నించినట్టు చెబుతున్నారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ సంఘటనపై పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పట్టణ సీఐ నిందితుల్ని అతి త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు.

# హైబిజ్ అవార్డుల ప్రదానోత్సవం




హైబిజ్ మూడో వార్షిక అవార్డుల ప్రదానోత్సవం మే మూడున హైదరాబాదులో ఘనంగా జరిగింది. వివిధ క్యాటగిరీలలో రాణించిన జర్నలిస్టులు, న్యూస్ ప్రజెంటర్లు, వాణిజ్య ప్రతినిధులతో పాటు చదువులో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు అవార్డులు అందజేశారు. జీవిత సాఫల్య అవార్డును సీనియర్ జర్నలిస్టులు దాసు కేశవరావుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ బహుకరించారు.

**వ్యవసాయరంగంలో**

'సాక్షి సాగుబడి' ఇన్‌చార్జ్ పంతంగి రాంబాబు హైటెక్స్‌లో జరిగిన హైబిజ్ టీవీ మీడియా అవార్డ్స్ ఫంక్షన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలి చేతుల మీదుగా ఉత్తమ ప్రింట్ అగ్రికల్చరల్ జర్నలిస్ట్ పురస్కారాన్ని అందుకున్నారు. 37 ఏళ్లుగా పాత్రికేయుడిగా సేవలందిస్తున్న రాంబాబు గతంలో విశాలాంధ్ర, ఆంధ్రభూమి డైలీలో పనిచేశారు. గత 15 ఏళ్లుగా సాక్షిలో పనిచేస్తూ తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఇంటిపంటలు, సిరిధాన్యాల వ్యాప్తికి విశేష కృషి చేస్తూ ట్రెండ్ సెట్టర్‌గా పేరుగాంచారు.

ప్రతి మంగళవారం సాక్షి దిన పత్రికలో ప్రచురితమయ్యే 'సాగుబడి' పేజీని దశాబ్దకాలంగా రైతు జన రంజకంగా నిర్వహిస్తున్నారు. పన్నెండేళ్లుగా సేంద్రియ ఇంటిపంటలపై కథనాలు రాస్తూ ప్రాచుర్యంలోకి తెస్తున్న ఆయన గత సంవత్సరంగా 'సాక్షి ఫన్‌డే'లో ప్రపంచవ్యాప్తంగా అర్బన్ అగ్రికల్చర్ పోకడలపై కాలమ్ రాస్తున్నారు. ప్రకృతి వ్యవసాయోద్యమ పితామహుడు పద్మశ్రీ పురస్కార గ్రహీత సుభాష్ పాలేకర్, స్వతంత్ర శాస్త్రవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఖాదర్ వలి, మట్టి సేద్య నిపుణుడు పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి వంటి ఉద్ధండుల విశేష కృషిని తెలుగు ప్రజలకు విస్తృతంగా అందుబాటులోకి తేవటంలో రాంబాబు కృషి చేస్తున్నారు.

అదేవిధంగా, గ్రామీణులు, రైతు శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన అనేక యంత్ర పరికరాలను వెలుగులోకి తేవడంలో విశేష కృషి చేసినందుకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) 2017లో జాతీయ పురస్కారాన్ని న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సాక్షి పత్రిక తరఫున రాంబాబు స్వీకరించిన విషయం తెలిసిందే. చేవెళ్ల ఎంపీ జి. రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాక్షి టీవీ న్యూస్ కాస్టర్ కిషోర్‌తో పాటు వివిధ పత్రికలు, సోషల్ మీడియా సంస్థలు, శాటిలైట్ ఛానళ్లలో సేవలందిస్తున్న పాత్రికేయులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు పలువురు పురస్కారాలు అందుకున్నారు.

ఇక సాక్షి టీవీలో సీనియర్ ప్రజంటర్




గా చేస్తోన్న నాగ కిషోర్ ఉత్తమ న్యూస్ ప్రజంటర్ గా అవార్డు అందుకున్నారు. 23 సంవత్సరాలుగా టెలివిజన్ రంగంలో న్యూస్ ప్రెజంటర్‌గా, అలాగే సీనియర్ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నారు కిషోర్. రాజకీయ, సామాజిక అంశాలకు సంబంధించిన డిబేట్ లను సాక్షి టీవీ వేదికగా నిర్వహిస్తున్నారు. జర్నలిజంలో పీజీతో పాటు ఎం.కాం., ఎంబీఏ చదువుకున్న కిషోర్, గతంలో రేడియో ప్రజంటర్ గా కూడా పని చేశారు. కర్ణాటక, రాజస్థాన్, ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో రిపోర్టింగ్ చేసిన అనుభవం కిషోర్‌కు ఉంది. తాజాగా కర్ణాటక ఎన్నికలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి గ్రౌండ్ రిపోర్టులు అందించారు కిషోర్.

## విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

ఆర్థికంగా వెనుకబడిన మీడియా సిబ్బంది కుటుంబంలో చురుకైన విద్యార్థులకు హై బిజ్ టీవీ ఆసరాగా నిలిచింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అలాంటి 10 మంది స్టూడెంట్స్‌ను ఎంపిక చేసి వారికి 25 వేల రూపాయలు స్కాలర్ షిప్ ఇచ్చింది. రెసొనెన్స్ జూనియర్ కాలేజీల(ఐఐటీ-జేఈఈ, నీట్) సహకారంతో ఈ ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ సందర్భంగా రెసొనెన్స్ విజయగాథను తెలియజేసే కాఫీ టేబుల్ బుక్ ను మంత్రి మహమూద్ అలీ ఆవిష్కరించారు.

## స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులు

ఎన్. సాయిప్రియ - పదో తరగతి (10 జీపీఏ) - జడ్పీ స్కూల్ తలమడుగు, ఆదిలాబాద్ జిల్లా (అశోక్ - రిపోర్టర్, ఆంధ్రజ్యోతి) ఇస్కు పునీత్ అభిషేక్, ఇంటర్ (94.5%), హైదరాబాద్ (రాజేశ్ బాబు - సూర్య డెయిలీ) ఎం. త్రిశూల్, 9వ తరగతి (10 జీపీఏ), ప్రేరణ కాన్సెప్ట్ స్కూల్, నల్లగొండ (శ్రీనివాస్ - హన్స్ ఇండియా) ఎం. వేద సహస్ర, ప్రస్తుతం 9వ తరగతి, భాష్యం వనస్థలిపురం, గ్రేడ్ ఏ-1 (శ్రీనివాస్ - వీ6 కెమెరామెన్) ఎం. హాసిని, 6వ తరగతి, శ్రీ చైతన్య టెక్నో, మెహదీపట్నం, ఏం (పూర్ణచందర్ - ఆర్ఎండి విభాగం, టైమ్స్ ఆఫ్ ఇండియా) షేక్ రమీజా, బీఎస్సీ (అగ్రికల్చర్) 3వ సంవత్సరం, మల్లారెడ్డి యూనివర్సిటీ, ఏం (షేక్ మస్తాన్ - ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి ఎడిషన్) పి. జైవంత్, 9వ తరగతి, భద్రాచలం పబ్లిక్ స్కూల్, ఏ1 (పీవీ సత్యనారాయణ - హన్స్ ఇండియా, ఖమ్మం) ఎ. ప్రవంతి, ఎంబీబీఎస్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నల్లగొండ (శ్రీనివాస్ - జీ24 ఎక్స్ కెమెరామెన్) హాజి హాసిని, పదో తరగతి, టీఎస్ఎస్ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్, ఎకర్ల (గోపీకుమార్, ఎక్స్ ప్రజా శక్తి, కామారెడ్డి) పి. శరణ్య, 5వ తరగతి తదితరులకు అందించారు.

హెచ్.ఎం.ఎ-2023 కార్యక్రమానికి డాక్టర్ రంజిత్ రెడ్డి (ఎంపీ), ఈవీ నర్సింహారెడ్డి - ఐఏఎస్ (వీసీ, ఎండీ టీఎస్ ఐఐసీ), నరేంద్ర రామ్ నంబుల (సీఎండీ - లైఫ్ స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్), పి. చక్రధర్ రావు (ప్రెసిడెంట్ - ఐపిఈఎంఏ, పౌల్ట్రీ ఇండియా), ఎం. రవీందర్ రెడ్డి (డైరెక్టర్ మార్కెటింగ్ - భారతి సిమెంట్స్), వి. రాజశేఖర్ రెడ్డి (జనరల్ సెక్రటరీ - క్రెడాయ్), ఎం. రాజ్ గోపాల్ (ఎండీ - హై బిజ్ టీవీ, తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (సీఈవో - హై బిజ్ టీవీ, తెలుగు నౌ) తదితరులు హాజరయ్యారు.




# జర్నలిస్టు ప్రయోజనాల కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ పోరు

సమాజాన్ని ఉద్ధరించడంలో నాలుగో సింహంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల ప్రయోజనాల కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. జగ్గంపేటలోని నియోజకవర్గ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విలేకరులకు సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఆయన వివరించారు. విలేకరులు అందరు కలిసి ఒక తాటిపైకి వస్తే వారి కుటుంబాలకు జీవితాలకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అయితే గతంలో జర్నలిజానికి ప్రస్తుత జర్నలిజానికి చాలా మార్పు ఉందన్నారు అప్పట్లో జర్నలిస్టులు పడ్డ కష్టాలు చెప్పుకోలేని ఆయన అన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో విలేకరులు సమాచారం అందించడంలో ముందుంటున్నారన్నారు. అయితే వారు కష్టపడ్డ పనికి తగ్గ న్యాయం జరగడంలేదని అందువల్లే ఏపీడబ్ల్యుజెఎఫ్ నడుం బిగించిందన్నారు. ఎక్కడ ఏ మూలన విలేఖరికి అన్యాయం జరిగిన కష్టం వచ్చిన వారి ఇంటికి వెళ్లి పలకరించి వారికి చేయాల్సిన న్యాయం చేయడంలో ఏపీజేఎఫ్ డబ్ల్యూజే జిల్లా నియోజకవర్గ కమిటీలు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఫెడరేషన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, జర్నలిస్టుల కష్ట నష్టాల్లో యూనియన్ నాయకత్వం ముందుంటుందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ఫెడరేషన్ ముందుపీఠిన నిలుస్తుందన్నారు. మన హక్కుల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. ఫెడరేషన్‌ను బలోపేతం చేసేందుకు అందరం సంఘటితంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు మున్ని, పెద్దాపురం డివిజన్ కార్యదర్శి ఎండి.అధికారి జిల్లా నాయకులు ముమ్మిడి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జగ్గంపేట నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఏపీడబ్ల్యుజెఎఫ్ జగ్గంపేట నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా నాయుడు((ఆంధ్రజ్యోతి) అధ్యక్షులుగా అడబాల వీరభద్రరావు (సివిఆర్ ఛానల్), సెక్రటరీగా తణుకు రామచంద్రరావు అలియాస్ (పండు) (ప్రజాశక్తి) తదితరులతో కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.



**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

Health, Medical & Family Welfare – Comprehensive Health Coverage to the Working Journalists in Andhra Pradesh – Extension of the Working Journalists Health Scheme for the Financial Year 2023-2024 – Orders – Issued.

**HEALTH, MEDICAL & FAMILY WELFARE (I.1) DEPARTMENT**

**G.O.Ms.No.48** **Dated:18.04.2023**
**Read the following:**

1. G.O.Ms.No.203, GA (I&PR.I) Dept.,dt: 27-07-2004.
2. G.O.Ms.No.12,HM&FW(I.1) Dept.,dt:11.02.2015.
3. G.O.Ms.No.23,HM&FW(I.1) Dept.,dt:22.03.2016.
4. G.O.Ms.No.62,HM&FW(I.1) Dept.,dt:28.03.2017.
5. G.O.Ms.No.40,HM&FW(I.1) Dept.,dt:18.04.2018.
6. G.O.Ms.No.79,HM&FW(I.1) Dept.,dt:24.07.2019.
7. G.O.Ms.No.131,HM&FW(I.1) Dept.,dt:01.11.2019.
8. G.O.Ms.No.122,HM&FW(I.1) Dept.,dt:01.10.2020.
9. G.O.Ms.No.51,HM&FW(I.1) Dept.,dt:07.05.2021.
10. G.O.Ms.No.292, HM&FW(I.1) Dept.,dt:14.11.2022.
11. From the GA(I&PR) Department, e-file No.GAD01-IPR0PR(ESTT)/15/2021-IPR, dated:08.02.2023.

***

**ORDER**:

In the G.O 1st read above, the erstwhile State of Andhra Pradesh have issued orders for implementation of Group Medi-claim policy, as health insurance scheme for the Working Journalists. In the G.Os 3rd to 10th read above, Government have extended the Working Journalists Health Scheme for the Financial Years 2016-2017 to 2022-2023 in the State.

2. In the reference 11th read above, the General Administration (I&PR) Department has requested to extend the Working Journalists Health Scheme for the Financial Year 2023-2024.

3. Government after careful examination, hereby extend the Working Journalists Health Scheme for the Financial Year 2023-2024, with the existing norms and guidelines of EHS as per G.O.Ms.No.12, Health, Medical & Family Welfare (I.1) Dept., Dt:11.02.2015.

4. The Chief Executive Officer, Dr.YSR Aarogaysri Health Care Trust, AP, Mangalagiri and the General Administration (Information & Public Relations) Department, A.P., Amaravati shall take further necessary action in the matter.

5. This order issues with the concurrence of the Finance (FMU-HM&FW) Department vide their U.O.No.FIN01-FMU0PC (GAD2)/108/2020(Computer No: 1229996), Dated.13.04.2023.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**M.T.KRISHNA BABU**
**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

To
The Chief Executive Officer, Dr.YSR Aarogyasri Health Care Trust, AP, Mangalagiri, Guntur District.
The General Administration (I & PR) Department, AP, Amaravati.
The Commissioner, I&PR, A.P., Vijayawada.
All the District Collectors in the State.
All the Network Hospitals through Chief Executive Officer, Dr.YSR Aarogyasri Health Care Trust, A.P., Mangalagiri, Guntur District.
All Heads of the Department of HM&FW.

**Copy to:**
The Accountant General, AP, Vijayawada.
The Director of Treasuries and Accounts, AP, Vijayawada.
The Pay and Accounts Officer, AP, Vijayawada.
The PS to Minister(HFW & ME).
The PS to Pri. Secretary, HM&FW Department.
SF/SC.

**// FORWARDED :: BY ORDER //**

**SECTION OFFICER**




# ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

సమైక్య పోరాటాలతోనే జర్నలిస్టులు హక్కులను సాధించగలుగుతారని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు అన్నారు. నూజివీడు పట్టణంలోని రాయల్ బ్రాండ్ కాన్ఫరెన్స్ హాలు నందు ఏప్రిల్ 17న ఏపీ డబ్ల్యూ జేఎఫ్ కార్యదర్శి కేవిస్ శంకరరావు అధ్యక్షతన నూజివీడు నియోజకవర్గ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ డబ్ల్యూ జేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో రుగ్మతులను, సమస్యలను ఎత్తిచూపుతో వార్తా రచన ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పాత్రికేయులు సంఘటిత పోరాటం చేస్తేనే హక్కులను సాధించగలరని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా పాత్రికేయుల జీవితాలు మారడం లేదని సోదాహరణంగా వివరించారు. నిష్పక్ష ధోరణిలో వార్తా రచన సాగాలని సూచించారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే జర్నలిజం లోని పాత్రికేయులకు ప్రభుత్వాలు ఎన్నో వాగ్దానాలు చేసి మరచిపోతున్నాయని అన్నారు. నివేశన స్థలాలు, గృహ నిర్మాణాలు, కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం, ఉచిత విద్య, వృత్తిపరమైన భీమా, దాడుల నుండి రక్షణ, అక్రమ కేసుల నుండి విముక్తి, దాడులు, దూషణలలో సుప్రీంకోర్టు గైడెన్స్ అమలు, ప్రభుత్వాల నుండి కనీస గౌరవ వేతనం వంటి అనేక సౌకర్యాలతో, కరోనా బాధితులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. వీటన్నింటి సాధన కోసం ఫెడరేషన్ పాత్రికేయులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ముందుగా స్థానిక ఫెడరేషన్ బలోపేతం చేయడంపై ఉన్న బాధ్యతగా జర్నలిస్ట్ గుర్తించాలన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న పిలుపుతో అందరం అన్నివేళలా సమైక్య పోరుకు సిద్ధం కావాలన్నారు. తోటి పాత్రికేయులకు కష్టం కలిగితే అండగా నిలిచి భరోసా కల్పించాలన్నారు. జిల్లా పరిశీలకులు వి నవీన్ రాజ్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో ఫెడరేషన్ చేస్తున్న సేవలు, చేసిన పోరాటాలతో పొందిన విజయాలు, జిల్లాస్థాయి కలెక్టర్ల అందించిన ప్రోత్సాహకాలను పాత్రికేయులకు ఉత్తేజపరితంగా వివరించారు. ఏలూరు జిల్లా ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ గంగరాజు మాట్లాడుతూ ఫెడరేషన్ ఆవిర్భావం, నిర్మాణం, బలోపేతం చేసే విధానం, పాత్రికేయులకు అండగా నిలిచిన ఘటనలు వివరించారు. ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కే సోమశేఖర్ మాట్లాడుతూ ఫెడరేషన్ నిర్మాణంలో ఏర్పడే ఆటుపోట్లను అధిగమించి ముందడుగు వేయాలన్నారు. అవిశ్రాంతంగా కృషి చేస్తే

అపజయానికి తావు లేదన్నారు. అన్నింటా విజయం సొంతం కావడం ఖాయమైనది తెలియజేశారు. రాష్ట్ర సెక్రెటరీ ఏఎస్ శంకరరావు మాట్లాడుతూ ఫెడరేషన్ అభివృద్ధి పథంలో పయనించే రీతిలో జిల్లా, రాష్ట్రస్థాయి నాయకత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఏలూరు జిల్లా ట్రెజరర్ ఎస్ డి జబీర్ మాట్లాడుతూ అన్ని రంగాలలోని కార్మికులకు యూనియన్లు అండగా నిలబడి పోరాటం చేయడం వలన అనేక జఠిలమైన సమస్యలు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఐకమత్యత లోపించి, యూనియన్లు లేకపోవడం వల్లనే పాత్రికేయులు కనీస హక్కులు పొందలేకపోతున్నట్లు వివరించారు. మిగిలిన యూనియన్ల కంటే ఫెడరేషన్ మరింతగా ముందడుగు వేసి పాత్రికేయులకు అనుక్షణం అండగా నిలిచి పోరాడి విజయాలను సొంతం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ ఏకగ్రీవం**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ డబ్ల్యు జే ఎఫ్) నూజివీడు నియోజకవర్గ కమిటీలో అధ్యక్షులుగా మహమ్మద్ అలీ అబ్బాస్, కార్యదర్శిగా నీలా వన వెంకటేశ్వర్లు (వెంకట్), ఉపాధ్యక్షులుగా పామార్తి కిషోర్, మరో ఉపాధ్యక్షునిగా గరికపాటి నాగ వల్లి కుమార్, జాయింట్ సెక్రటరీగా చిమట శ్రీను, మరో జాయింట్ సెక్రటరీ రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముసునూరి సతీష్, మరో ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్, కోశాధికారి అబ్బదాసరి వసంతరావు, సభ్యులు గా అర్జునరావు, బాబు, రుద్రపాటి ప్రసాద్, పి రవికాంత్, పొలిమెట్ల జాన్ ప్రకాష్, కుంభ రవి శేఖర్, రామకృష్ణ, కె బ్రహ్మంలతో కూడిన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందించారు. ఫెడరేషన్ బలోపేతానికి అందరూ కలసికట్టుగా పోరాడాలన్నారు.

**వార్తల్లో అంతా బాగున్నట్టు కనిపిస్తే అది సరైన పాత్రికేయం కాదు. ప్రజల పక్షాన నిలబడ్డపుడే నిజమైన సార్ధకత. మీడియా స్వేచ్ఛ లేకుండా మానవహక్కుల పరిరక్షణ సాధ్యం కాదు. ఆ స్వేచ్ఛను కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రయత్నించాలి.**

**- యునెస్కో**



అనకాపల్లి జిల్లా జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌తో చర్చిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలి

- కుడితాడు బాపురావు

భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంబాలు. ఒకటి శాసన వ్యవస్థ రెండోది కార్యనిర్వాహక వ్యవస్థ మూడోది న్యాయ వ్యవస్థ నాలుగోది మీడియా(పత్రికలు, టీవీలు), దీన్నే ఫోర్త్ ఎస్టేట్ అంటారు. ప్రజల చేత, ప్రజల కోసం ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు తమ బాధ్యతను గుర్తుచేసే మహత్తర విధి 'మీడియా'ది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యతను ప్రభుత్వానికి గుర్తుచేస్తూనే, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే 'వారధి'లాగా మీడియా వ్యవహరించాలి. ఆ మేరకు మీడియా తన బాధ్యతను నిర్వర్తించేందుకు చిత్తశుద్ధితోనే ప్రయత్నిస్తోంది. కానీ, కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల ఎలక్ట్రానిక్ మీడియా సంచలనాల చట్రంలో ఇరుక్కుపోయింది. ప్రతీ విషయాన్ని సంచలనంగా మార్చే సంస్కృతికి నానాటికి పెరిగిపోయి సమాజ హితం కోసం పని చేయడం తగ్గింది. సంచలనాలనే టార్గెట్ చేసే సంస్కృతి వచ్చింది. అది మార్చుకుంటేనే సమాజంలో మురికిని కడిగే సంస్కర్తగా మీడియా నిలబడగలుగుతుంది. సంఘర్షణను నిలువరించి సమస్యకు పరిష్కారాన్ని చూపే మహత్తర అవకాశాన్ని పక్కనబెట్టి స్వలాభానికి, ప్రలోభానికి లొంగిపోవడం వాంఛనీయం కాదు. కానీ, దాదాపుగా అలాంటి పరిస్థితులే క్షేత్రస్థాయిలో జరుగుతుండటం అవాంఛనీయం. ఇక విలువల కోసం బతికిన పాత్రికేయులను పత్రికలకే పరిమితం చేస్తున్న పరిస్థితులున్నాయి. ఒకప్పుడు సమాజంలో విలేకరి అంటే ఎనలేని గౌరవం ఉండేది. కానీ, ఇప్పుడవి కనుమరుగయ్యాయి. నేడు విలేకరి వస్తున్నాడు అంటే చాలు.. అధికారులు, అధికార పార్టీ నాయకులు భయపడుతున్న సందర్భాలున్నాయి. వారికి కనబడకుండా తప్పించుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. ఎక్కడ అడ్వర్‌టైజ్‌మెంట్లు, పత్రికల చందాలు అడుగుతాడోనని వారు జంకుతున్నారు. విలేకరులకు క్షేత్రస్థాయిలో ఇలా గుర్తింపు లేకుండా చేయడంతో యాజమాన్యాల పాత్ర తక్కువేం కాదు. ముఖ్యంగా కొన్ని పత్రికల యాజమాన్యాలు అయితే వార్తా పత్రికలను వ్యాపార పత్రికలుగానే నడుపుతున్నాయి. తమ టార్గెట్ రీచ్ కావడం కోసం విలేకర్లపై విపరీతమైన ఒత్తిడి చేస్తున్నాయి. రోజురోజుకూ టార్గెట్ పెంచుతున్నాయి. పండుగల మొదలు బర్త్ డే, వివాహ వార్షికోత్సవాలు, ఆఖరికి దశ దిన కర్మల వరకు ప్రతీ శుభ, అశుభ కార్యానికి యాడ్స్ విషయమై టార్గెట్ పెడుతున్నారు. దాంతో పాత్రికేయులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. టార్గెట్ రీచ్ చేయలేకపోతే ఎలా? అనే ఆలోచనతో కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. యజమాన్యాల ఒత్తిడి తట్టుకోలేక మనోస్థైర్యం కోల్పోయి ఏం చేయాలో తెలియక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే రాజకీయ పరమైన ఒత్తిళ్లు కూడా ఉంటున్నాయి. ముఖ్యంగా విలేకరులకు విలేకరులే శత్రువులుగా మారుతున్న సందర్భాలు కోకొల్లలు. ఒకరి ఎదుగుదలను ఓర్వలేక మరొకరు ఎదుగుతున్న వ్యక్తిపై దుష్ప్రచారాలు చేస్తున్నారు. బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో వాటిని తట్టుకునేంత శక్తి నిజమైన విలేకరికి ఉండటం లేదు. విలేకరులు, మీడియా సంస్థలపై నాయకులు, ప్రభుత్వాల బెదిరింపులు కూడా రోజురోజుకూ ఎక్కువవుతున్నాయి. దాంతో యాజమాన్యాల ఒత్తిడి తట్టుకుని టార్గెట్ రీచ్ కావడం కోసం విలేకరులు క్షేత్రస్థాయిలో అరిగోసలు పడుతూ సతమతమవుతున్నారు.

## విలేకరి ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లో వార్త దినపత్రిక రిపోర్టర్ గా పని చేస్తున్న పొన్నం శ్రీకాంత్ రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేగింది. తనని 'ఆ నలుగురు తీవ్ర వేధింపులకు గురి చేశారని, తన చావుకి వారే కారణమని కఠినంగా వారిని

శిక్షించాలని, అదే నా చివరి కోరిక అంటూ.. రామగిరి ఎస్సైకి వాట్సప్ మెస్సేజ్ పంపాడు. తన చావుకు గల కారణాలను తనను ఇబ్బంది పెడుతున్న నాయకుల పేర్లు సూసైడ్ నోట్ రాసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకి అనుమానం, విచారణ అవసరం లేదని, జర్నలిస్ట్ వృత్తిలో నాకు అడ్డుతగులుతూ, ఇబ్బందులకు గురిచేస్తున్న నాయకుల వేధింపులు భరించలేకే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నానని ఎస్సైకి వాట్సాప్ పోస్ట్ చేసి, పెద్దపల్లి రైల్వే ట్రాక్ మీద ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తనను తీవ్రంగా వేధించిన ఆ నలుగురిని కఠినంగా శిక్షించాలని కోరాడు. నేను నా జర్నలిజం వృత్తిని అడ్డు పెట్టుకొని ఎవ్వరిని మోసం చేయలేదని వివరిస్తూ నా చావుకి కారణమైన ఆ నలుగురిని శిక్షించాలని, పొన్నం శ్రీకాంత్ తన చివరి కోరికగా రామగిరి ఎస్ఐని కోరి ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా ప్రజలను కలవరపరిచింది. ఒక ఉదాహరణ మాత్రమే ఇలాంటి సంఘటనలు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేకం జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, పాలకులపై ఉంది.

### జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి

సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు, అణిచివేతలు, పేరిగిపోతున్నాయి. అన్యాయాలను, అక్రమాలను వెలికి తీసే సందర్భంలో దేశవ్యాప్తంగా ప్రతి రోజూ ఏదో ఒక చోట జర్నలిస్టులపై బెదిరింపులు, దాడుల పరంపర కొనసాగుతోంది. అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలపై వార్తలు రాస్తే రియల్టర్లు, అక్రమార్కులు, అవినీతి అధికారులు, రాజకీయ నాయకులు ప్రైవేట్ గుండాల దాడులు చేపిస్తున్న సంఘటనలు ఉన్నాయి. నిత్యం సమాజ శ్రేయస్సు కోసం వృత్తి నిర్వహణలో మెరుగైనసమాజం నిర్మించేందుకు కృషి చేస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం విచారించ దగ్గ విషయం. ఈ దుశ్చర్యలను అడ్డుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా జర్నలిస్టుల పై బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి. ప్రభుత్వసంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కీలక పాత్రపోషిస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అవినీతి అధికారుల అక్రమ వసూళ్ల పర్వాలను పత్రికల్లో రాస్తే డబ్బు పలుకుబడితో గుర్తు తెలియని వ్యక్తుల చేత బెదిరింపులకుదగడం, వినక పోతే దాడులకు పాల్పడుతున్న ఘటనలు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా చూస్తున్నాం. ఈ క్రమంలో జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం రావాల్సిన అవసరం ఉంది.

## సవాళ్లతో కూడిన వృత్తి జర్నలిజం

పాత్రికేయ వృత్తి ఎంతో నిబద్దత కలిగి సమాజంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడంలో చురుకైన పాత్ర పోషించదగినిదిగా ఉండాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాన్ వేణుగోపాల కృష్ణ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజమండ్రిలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో సి.రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలోహొ 'జర్నలిజంలో డిప్లొమా కోర్సు' కు సంబంధించి నోటిఫికేషన్‌ను మంత్రి విడుదలచేశారు. మంత్రి శ్రీనివాన్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పట్టణ - గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంచడం, జర్నలిజంలో విద్యార్హత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేయడంలో భాగంగా జర్నలిజంలో డిప్లొమా కోర్సు రూపొందించి ఈరోజు నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోందని అన్నారు.

చరిత్రలో చెరపరానిది జర్నలిజం పాత్ర అనడంలో ఎటువంటి సందేహం లేదని, విలువలతో జర్నలిస్టులు వ్యవహరించాలని మంత్రి సూచించారు. చైతన్య సమాజ నిర్మాణం కోసం పాటు పడిన కందుకూరి వీరేశలింగం పంతులు పుట్టినగడ్డ పై ఈ కోర్సు కి నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా అరుదైన సందర్భం తనకు దక్కిన అదృష్టంగా మంత్రి వేణుగోపాల్ పేర్కొన్నారు,

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛలో భారత్ 161 స్థానం !!

ప్రభుత్వానికి ఉండే మూడు స్థంబాలు (లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ)తో పాటు ప్రజాస్వామ్యవ్యవస్థ ఆరోగ్యానికి అత్యావశ్యకమైనది పత్రికాస్వేచ్ఛ. అందుకే దాన్ని నాల్గవ స్తంభంగా పేర్కొన్నారు. ఫోర్త్ ఎస్టేట్ అంటే పత్రికలు లేదా ప్రసార మాధ్యమాలు బాధ్యతతో ప్రజాపక్షం నిలబడటమే.

1729-1797 సంవత్సరాల నడుమ జీవించిన ఆంగ్లోఐరిష్ పొలిటికల్ థియరిస్ట్ ఎడ్మండ్ బ్రూక్ మొదటిసారిగా పత్రికలను ఉద్దేశించి పౌరుష పదజాలంతో శక్తి అన్న పదాన్ని ప్రయోగించాడు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడంలోనూ, మలచడంలోనూ మీడియా నిర్వహించే పాత్ర కీలకమైంది. మీడియా శక్తిమంతమైందనడానికి దాని మీద జరిగే దాడులే దాఖలా. అనేకదేశాలలో మీడియా మీద ఇంకా ఆంక్షలున్నాయి. ప్రభుత్వాలు పెట్టే ఆంక్షలు ఒక ఎత్తయితే మాఫియా ముఠాలు పెంచే ఒత్తిడి ఇంకొక ఎత్తు. టెర్రరిస్ట గ్రూపులూ, డ్రగ్ మాఫియా మీడియాపై ఎప్పుడూ కత్తిగట్టే ఉంటాయి. విధినిర్వహణలో బలైన జర్నలిస్టులెందరో ఉన్నారు. వారంతా పత్రికాస్వేచ్ఛకు పట్టిన దివిటీలు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్‌లోని 19వ అధికరణం భావప్రకటన స్వేచ్ఛ గురించి చెబుతుంది. పత్రికాస్వేచ్ఛకు అదే ఆధార భూమిక.

1993లో ఐక్యరాజ్యసమితి ఈ మానవ హక్కుల ఉద్ఘోషణ చేసింది. అంతకు రెండేళ్ల ముందు 1991లో ఆఫ్రికన్ జర్నలిస్టులు ఏప్రిల్ 29 నుండి మే 3 వరకూ నమీబియాలోని విండ్‌హాక్‌లో ఒక సమావేశం జరిపి పత్రికాస్వేచ్ఛపై ఒక కీలకమైన ప్రకటన చేశారు. ఆఫ్రికాలోని అనేక దేశాలలో సెన్సార్‌షిప్ వుండేది. పత్రికాస్వేచ్ఛ మీద ఆంక్షలుండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు ప్రకటన చేసిన మే 3 నాడే ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం జరపాలని ఐరాస నిర్ణయించింది. అప్పటి నుండి (1993 నుండి) ఏటా మే 3న వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డేను జరుపుకుంటూ వస్తున్నాం. ఈ సందర్భంగా యునెస్కో 1997 నుండి ఏటా మే 3 నాడు గుల్లెర్మోకేనో వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ అవార్డును ప్రదానం చేస్తూ వస్తోంది. ప్రమాదం అంచుల్లో సైతం నిర్భయంగా వ్యవహరించి పత్రికాస్వేచ్ఛకు ప్రతీకగా నిలచిన జర్నలిస్టులకు, ఈ అవార్డు ప్రదానం చేస్తారు. అవార్డు కింద 25,000 అమెరికన్ డాలర్ల నగదు బహుమతి ఉంటుంది. గుల్లెర్మోకేనో ఒక కొలంబియన్ న్యూస్ పేపర్‌కు ఎడిటర్‌గా ఉండేవారు. అయితే కేనో తన వార్తాకథనాలతో డ్రగ్ మాఫియా కన్నెర్రకు గురి అయ్యారు. 1986 డిసెంబర్ 17న ఆయన దారుణంగా

- ఎస్.జాన్సన్ జాకబ్

తన న్యూస్ పేపర్ ఆఫీసు ఎదుటే హత్య చేయబడ్డాడు. ఆయన బలిదానం పత్రికాస్వేచ్ఛకు స్ఫూర్తి.

దేశాలన్నీ ఒకటిగా లేవు. కొన్ని దేశాలలో పత్రికాస్వేచ్ఛ అన్న మాటే వినబడకూడదు! జర్నలిస్టులు అనేకదేశాలలో నిప్పుల నడక సాగిస్తున్నారు. 2006 ఒక్క ఏడాదే 75 మంది జర్నలిస్టులు 32 మంది మీడియా ఉద్యోగులు హత్యలకు గురి అయ్యారు. 2005 లో 63 మంది జర్నలిస్టులు చంపబడ్డారు. గత దశాబ్దంలో ఐదు వందల మందికి పైగా జర్నలిస్టులు చంపబడ్డారు. నిజానికి ఒక జర్నలిస్టు విధినిర్వహణలో చంపబడ్డాడంటే, అది వ్యక్తిగతమైన దాడి కానే కాదు, అది భావప్రకటన స్వేచ్ఛ మీద జరిగిన దాడే! స్వచ్ఛందసంస్థ లెక్కల ప్రకారం, మూడింట ఒక వంతు ప్రపంచజనాభా పత్రికాస్వేచ్ఛ లేని వ్యవస్థలలో జీవిస్తోంది. ప్రజాస్వామ్యదేశాలలో పరిస్థితి ఫర్వాలేదు. 1992 జనవరి నుండి 2006 ఆగస్టు వరకూ ప్రపంచం మొత్తం మీద 580 మంది జర్నలిస్టులు చంపబడ్డారని ది కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (ఈఓ) తేల్చింది. ఇరాక్ యుద్ధం మొదలైనప్పటి నుండి 137 మంది జర్నలిస్టులు బలి అయ్యారు.

మొత్తం 180 దేశాల్లోని పాకిస్తాన్ 150వ స్థానంలో తాలిబన్‌ల స్వాధీనంలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ కూడా 152వ స్థానంలో

2014లో ప్రధాని మోడీ అధికారం చేపట్టిన అనంతరం నుండి జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని ఆర్ఎస్ఎఫ్ పేర్కొంది.

మీడియా స్వేచ్ఛలో భారత్ 161 స్థానానికి పడిపోయింది. గతేడాది 150 స్థానంలో నిలవగా, 11 స్థానాలు దిగజారి 161 ర్యాంకుకు చేరింది. మొత్తం 180 దేశాల్లోని పరిస్థితులను అధ్యయనం చేసి పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జిఒ రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) బుధవారం గ్లోబల్ ప్రెస్ ఫ్రీడమ్ ఆఫ్ ఇండెక్స్ ని విడుదల చేసింది. ఈ సూచిలో బంగ్లాదేశ్ 163 స్థానంలో ఉండగా, పాకిస్తాన్ భారత్ కన్నా మెరుగ్గా 150వ స్థానంలో నిలవడం గమనార్హం. తాలిబన్‌ల స్వాధీనంలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ కూడా 152వ స్థానంలో నిలిచింది. భూటాన్ 90 వ ర్యాంకు సాధించగా, శ్రీలంక 135వ ర్యాంకు సాధించినట్లు ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. భారత్ 161 స్థానానికి పడిపోవడంపై ఆర్ఎస్ఎఫ్ ఈ వివరణనిచ్చింది. 2014లో ప్రధాని మోడీ అధికారం చేపట్టిన అనంతరం నుండి జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని ఆర్ఎస్ఎఫ్ పేర్కొంది. మీడియాలో రాజకీయ పక్షపాత ధోరణి, మీడియా యాజమాన్యాలు ఏకీకృతం కావడం ఇవన్నీ భారత్‌లో మీడియా స్వేచ్ఛను అడ్డుకుంటున్నాయని తెలిపింది.దేశంలోని హిందీ భాషలో మూడొంతుల మంది పాఠకులకు కేవలం నాలుగు వార్తాపత్రికలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రాంతీయ భాషల విషయానికొస్తే.. కోల్‌కతాలో ఆనంద్ బజార్ పత్రికా, ముంబయిలో లోక్‌మాత్, దక్షిణాదిలో మలయాళ మనోరమలు ప్రచురితమవుతున్నాయి. టివి రంగంలోనూ ఈ మీడియా యాజమాన్యాలు ఏకీకృతం కావడం కనిపిస్తుంది. అలాగే ఆల్ ఇండియా రేడియా (ఎఐఆర్) నెట్‌వర్క్ నుండి అన్ని రేడియో స్టేషన్‌ల్లోనూ వార్తలు ప్రసారమవుతాయి. ఈ కంపెనీలకు, మోడీ ప్రభుత్వానికి మధ్య బహిరంగంగా పరస్పర ప్రయోజనకరమైన సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది ఇంకా కొనసాగుతోంది. సుమారు 80 కోట్ల మంది అనుసరించే 70 మీడియా నెట్‌వర్క్‌లు అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్ గ్రూప్ అధీనంలో ఉన్నాయి. ఇటీవల ఎన్‌డిటివిని అదానీ స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. మోడీ అధికారం చేపట్టిన అనంతరం పలువురు జర్నలిస్టులు వేధింపులను ఎదుర్కొంటున్నారు. దేశద్రోహం, పరువునష్టం, కోర్టు ధిక్కారం, జాతీయ భద్రత చట్టాలతో పాటు తిరుగుబాటుదారులన్న ముద్ర వేస్తోంది. అలాగే మీడియాలో ఉన్నత కులాలకు చెందిన పురుషులు జర్నలిజంలో సీనియర్ పదవులను కలిగి ఉండటం లేదా మీడియా ఎగ్జిక్యూటివ్‌లుగా ఉంటున్నారు. ఇది మీడియా కంటెంట్‌లో ప్రతిబింబిస్తుంది. సాయంత్రం వేళల్లో వచ్చే ప్రధాన చర్చా కార్యక్రమాల్లో పాల్గనేవారిలో 15 శాతం కంటే తక్కువ మంది మహిళలు ఉన్నారు. భారత్‌లో జర్నలిస్టుల భద్రతకు ఎలాంటి చర్యలు లేవు. ప్రతి ఏడాది సగటున నలుగు రు జర్నలిస్టులలో ముగ్గురు హత్యకు గురవుతున్నారు. మీడియా రంగానికి ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో భారత్ కూడా ఒకటని ఆర్ఎస్ఎఫ్ స్పష్టం చేసింది.




**ఉగాది పురస్కార అభినందన సభలో అగ్రి జర్నలిస్టు వలేటి గోపీచంద్‌తో ఫెడరేషన్ ప్రతినిధులు**



# ఆకిరి రామకృష్ణారావు కన్నుమూత

దూరదర్శన్, ఆకాశవాణి వార్తా విభాగాల అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ జర్నలిస్టు ఆకిరి రామకృష్ణారావు ఏప్రిల్ 18న విశాఖపట్నంలో కన్నుమూశారు. ఆయన పదవీవిరమణ అనంతరం వైజాగ్‌లో స్థిరపడ్డారు. గతకొద్దికాలంగా అస్వస్థులుగా ఉన్నారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్.ఎ.జె) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాయి. ఆయన పనిచేసిన అన్ని చోట్ల అందరితో కలివిడిగా ఉండడమే కాక మంచి స్నేహపాత్రుడుగా వ్యవహరించేవారు. ఆయన మృతి జర్నలిస్టులందరికీ తీరని లోటు. ఆకిరి రామకృష్ణారావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మునిరత్నంరెడ్డి మృతి



సీనియర్ జర్నలిస్టు, వేమన పత్రిక సంపాదకులు బుడమల మునిరత్నంరెడ్డి తిరుపతిలో ఆకస్మికంగా మృతి చెందారు. వివిధ దినపత్రికల్లో పనిచేసిన జర్నలిస్టు మునిరత్నంరెడ్డి తిరుపతిలోని జర్నలిస్టులతో చాలా స్నేహభావంతో వ్యవహరించేవారు. ఆయన మృతి జర్నలిస్టులకు తీరని లోటని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వి.గోపి, జిల్లా అధ్యక్షులు జి.శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ కన్వీనర్ కె.మునిరాజులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.



# జర్నలిస్టు సత్యం మృతి

నూజివీడు మండలం యనమదల గ్రామానికి చెందిన పాత్రికేయుడు మాపర్తి సత్యనారాయణ (సత్యం) గుండెపోటుతో మృతి చెందారు. టీవీ ఛానల్, వివిధ దినపత్రికలలో పాత్రికేయునిగా విధులు నిర్వర్తించి అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనే సత్యనారాయణ ఆకస్మిక మృతి పట్ల పలు ప్రజాసంఘాల నేతలు, పలువురు సామాజికవేత్తలు, పాత్రికేయులు, నూజివీడు పరిసర ప్రాంత ప్రముఖులు, నూజివీడు నియోజకవర్గ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాస్, నీలావన వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని ఏకైక కుమారుడు జీవన ప్రసాద్ తండ్రి ఎంచుకున్న బాటలోనే పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నాడు.



# గుండెపోటుతో జగన్నాథనాయుడు మృతి

సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త పాశం జగన్నాథ నాయుడు గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. ఎన్నో సంచలన వార్తా కథనాలు అందించిన నాయుడు చిన్న విలేకరిగా కెరీర్ మొదలెట్టి స్పెషల్ కరెస్పాండెంట్ స్థాయికి ఎదిగారు. ఆయన ఈనాడు, ఆంధ్రజ్యోతి, వార్త, తెలుగు పత్రికలలో పలు హొదాలలో పని చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన నాయుడు గుంతకల్, కడప, తిరుపతి, ఏలూరు, హైదరాబాద్ కేంద్రాల్లో పనిచేశారు. తిరుపతి, హైదరాబాద్ కేంద్రాల నుంచి నేటి తెలుగు పత్రిక డైలీ పేపర్‌ను కొంతకాలం పాటు నిర్వహించారు. జర్నలిస్టుగా పనిచేసిన కాలంలో యూనియన్ కార్యకలాపాల్లో ముఖ్యమైన భూమిక పోషించారు. హైదరాబాద్ యూనియన్ నిర్వహణలో చురుకుగా వ్యవహరించారు. జర్నలిస్టుగా ఉంటూనే అనేక సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలపై ఆయన ఎక్కువగా స్పందించేవారు. లోక్‌సత్తా పార్టీలో కొంతకాలం చురుకైన కార్యకర్తగా పనిచేశారు. ఆ సమయంలో పూర్తికాలం చిత్తూరు జిల్లా రైతు ఉద్యమంపై దృష్టి పెట్టారు. సీనియర్ జర్నలిస్టు, సామాజికవేత్త పాశం జగన్నాథ నాయుడు మృతికి నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్తంగా సంతాపం ప్రకటించాయి.

# జర్నలిస్టు సంపత్ హఠాన్మరణం

సీనియర్ జర్నలిస్టు సంపత్ కుమార్ హఠాన్మరణం చెందారు. హైదరాబాద్ లో గత ఇరవై ఏళ్ళుగా వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానళ్ళలో పని చేసిన సంపత్ ప్రస్తుతం ప్రైమ్ 9లో చేస్తున్నాడు. మేడ్చల్ లో ఉంటున్న సంపత్ కుమార్ లివర్ సంబందించిన ఆరోగ్య సమస్యతో కొద్ది రోజులుగా ఇబ్బంది పడుతున్నాడు. సంపత్ కుమార్ మృతికి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ. రవూఫ్ సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





# జర్నలిస్టు రవణం మృతి

జర్నలిస్టు, అందరితో కలిసిమెలిసి తిరిగే మిత్రుడు రవణం వెంకటేశ్వరరావు మరణించారు. ఆయన సాక్షి ఆవిర్భావంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం స్టాపర్ గా పనిచేశారు. చాలాకాలం హైదరాబాదులో ఆంధ్రభూమి డెస్క్‌లో ఉన్నారు. తెలంగాణలో మనం పత్రిక, నవతెలంగాణ నెట్ వర్క్ ఇన్‌చార్జిగా పనిచేసినన రవణం వెంకటేశ్వరరావు హైదరాబాద్‌లో మరణించారు. ముక్కుసూటి మనస్తత్వం కలిగిన మంచి మిత్రుని కోల్పోయామనే బాధ జర్నలిస్టుల్లో ఉంది. ఆయన స్వస్థలం అమలాపురం. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తోంది.



జర్నలిజం డిప్లొమా కోర్సు నిర్వహణమై ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడెమీ నాగార్జున విశ్వవిద్యాలయంల మధ్య
అవగాహన ఒప్పందం జరిగిన దృశ్యం



కర్నూలు జిల్లా జగన్నాథగట్టులో జర్నలిస్టులకు కేటాయించిన భూముల్లో అక్రమ మైనింగ్
కార్యకలాపాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టులకు సంఘీభావం ప్రకటించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ కమిటీకి ఎన్నికైన ఫెడరేషన్ ప్రతినిధులతో రాష్ట్ర నాయకులు

In spite of numerous difficulties we came across in four years we have been providing YSR RYTHU BHAROSA-PM KISAN Assistance to the farmers on time, with the sole aim of standing by the farmers..
Like nowhere else in the Country, we are providing compensation to farmers for crop loss due to natural calamities in which calamity occurred by the end of same season. By the grace of God, I am committed to do much more for farmers..
-Y.S. Jagan Mohan Reddy, Your Chief Minister

Third tranche of Assistance for the Fourth Year in a row..

# YSR RYTHU BHAROSA - PM KISAN

Rs.13,500 in 3 instalments every year as YSR RYTHU BHAROSA – PM KISAN Assistance.. Already disbursed financial assistance of Rs.11,500 to each farmer in two tranches during the current year..

Sri. Y.S. Jagan Mohan Reddy, Hon'ble Chief Minister to deposit another Rs.2,000 each into the accounts of 51.12 lakh farmers totalling to Rs.1,090.76 Crores with a click of button Today in Tenali, Guntur district..



Including Today's assistance, Jagananna Government has so far credited Rs. 54,000 to each farmer under the 'Rythu Bharosa – PM KISAN' alone..

In an unprecedented initiative, Jagananna Government is extending the assistance of Rs.13,500 under "YSR Rythu Bharosa" scheme to all eligible landless SC, ST, BC, Minority farmers including ROFR & Endowment land Cultivators along with the farmers cultivating their own lands..

Jagananna Government in the last three years and nine months of governance has disbursed Rs. 27,062.09 Crores to farmers under "YSR Rythu Bharosa - PM KISAN" alone, including the present financial assistance of Rs. 1,090.76 Crores..

## Earlier than promised - More than assured assistance to the farmers..

| | | |
|---|---|---|
| Promised in the manifesto | - Rs. 12,500 x 4 years | = Rs. 50,000 |
| Jagananna Govt., is extending | - Rs. 13,500 x 5 years | = Rs. 67,500 |
| Additional amount being given more than manifesto promise | - Rs. 17,500 | |

## Rs. 13,500 Rythu Bharosa – PM KISAN assistance per year to every eligible farmer's family..

| First instalment | Second instalment | Third instalment |
|---|---|---|
| Rs.7,500 in May, at the time of Kharif sowing season | Rs.4,000 in October for harvesting of Kharif crop | Rs. 2,000 in January/ February at the time of crop harvest |

## Total financial assistance provided by Jagananna Government in last 3 years and 9 months

| Name of the scheme | No.of farmers (In lakhs) | Financial assistance (Rs.in crores) |
|---|---|---|
| YSR Rythu Bharosa-PM Kisan | 52.38 | 27,062.09 |
| YSR Free Crop Insurance | 44.28 | 6,684.84 |
| Input subsidy to farmers | 22.22 | 1,911.78 |
| Paddy procurement (Till Today) | | 55,401.58 |
| Procurement of other farm produce (Till Today) | | 7,156.00 |
| Free power subsidy to farm sector | | 27,800.00 |
| Power subsidy for Aqua farmers | | 2,647.00 |
| For enhancing the capacity of feeders to supply 9 hours free quality power during daytime... | | 1,700.00 |
| Bonus for Bengalgram farmers | | 300.00 |
| Micro Cultivation and Horticulture | 13.58 | 1,264.24 |
| Subsidy for Oil Palm farmers | 0.32 | 85.47 |
| YSR Yantra Seva Pathakam | | 690.87 |
| Subsidy for Seeds | 60.76 | 1,023.52 |
| YSR Zero Interest Crop Loans(Including past Govt dues paid by us) | 73.88 | 1,834.55 |
| Paddy procurement dues (Previous Govt. dues paid by us) | | 960.00 |
| Previous Govt. Electricity dues (which we've borne ourselves) | | 8,845.00 |
| Seed subsidy dues by previous Govt.(paid by us) | | 384.00 |
| **Total assistance** | | **1,45,750.94** |

So far Jagananna Government has provided assistance of Rs.1,45,751 Crores to farmer families..

# INPUT SUBSIDY TO FARMERS..



Disbursing compensation for the crop loss by the end of the same season itself during which the loss occurred.. Fulfilling the promise once again..

Sri. Y.S. Jagan Mohan Reddy, Hon'ble Chief Minister to deposit an amount of Rs.76.99 Crores "Input Subsidy", directly into the bank accounts of 91,237 agriculture, horticulture farmers, who lost their crops due to Mandous cyclone, heavy rains, floods, sand and soil erosion during December 2022, before the end of Rabi Season 2022.. with the click of a button TODAY..

Including the present financial assistance of Rs.76.99 Crores being disbursed today, Jagananna Government has so far distributed an Input Subsidy assistance of Rs.1,911.78 Crores to 22.22 lakh farmers, who suffered crop loss due to natural calamities..

In an unprecedented initiative, provision of immediate relief to the farmers by disbursing compensation for crop loss by the end of the same season itself during which the loss occurred due to natural calamities..

Input subsidy distributed so far by Jagananna Government to farmers, for crop loss during natural calamities...

| Crop loss period | Date of payment of Input Subsidy | No. of Farmers | Input Subsidy in Crores (Rs.) |
|---|---|---|---|
| 2019-20 (Heavy Rains) | 26th April, 2020 | 1.57 Lakhs | 123.70 |
| April to Sept, 2020(Heavy Rains) | 27th Oct, 2020 | 1.74 Lakhs | 146.24 |
| October, 2020 (Heavy Rains) | 17th Nov, 2020 | 1.97 Lakhs | 132.63 |
| Nov, 2020 (Nivar Cyclone) | 29th Dec, 2020 | 8.34 Lakhs | 645.99 |
| Sept, 2021 (Gulab Cyclone) | 16th Nov, 2021 | 0.35 Lakhs | 22.10 |
| Sept, 2021 (Heavy Rains) | 15th Feb, 2022 | 5.97 Lakhs | 542.10 |
| Titli cyclone, 2018 (previous Govt) (Additional compensation to affected horticulture farmers..) | 22nd June, 2022 | 0.91 Lakhs | 182.63 |
| July-Oct, 2022 (Heavy Rains) | 28th Nov, 2022 | 0.46 Lakhs | 39.40 |
| Dec, 2022 (Mandous Cyclone) | 28th Feb, 2023 | 0.91 Lakhs | 76.99 |
| Total Input Subsidy | | 22.22 Lakhs | 1,911.78 |

## Previous Government

- Unscientific assessment of crop loss.. Pathetic situation where farmers had to run around middlemen, field officers for years together.. Yet unsure of receiving the compensation..
- The meager Input Subsidy was either paid after two or three seasons or was never paid...
- "NO" Input Subsidy was given by the previous Government for crop loss due to heavy rains in November and December 2015 and also for crop loss worth Rs. 2,449.16 Crores in Rabi & Kharif 2018 due to drought..

## Our Government

- Based on e-crop data assessment of crop loss is done in a scientific manner.. Display of eligible beneficiaries at RBKs for social audit in a most transparent manner.. Farmers can verify the list and lodge a complaint in the Village itself, if their names are not enlisted.. Compensation will be paid, if found eligible after verification..
- Jagananna Government is disbursing input subsidy directly into the accounts of farmers for the crop loss by the end of the same season during which the loss occurred...
- Jagananna Government has distributed Rs.1,911.78 Crores as Input Subsidy to 22.22 lakh farmers in these three years and nine months of governance..

Sri Kakani Govardhana Reddy
Hon'ble Minister for Agriculture & Co-operative, Marketing and Food Processing

Note: Sri. Y. S Jagan Mohan Reddy, Hon'ble Chief Minister to deposit financial assistance with the click of a button under "YSR Rythu Bharosa, Input Subsidy" at 11:00 AM on 28th February, 2023 in Tenali, Guntur District. Do watch the programme live on all popular news channels..

Issued By: Commissioner, Information & Public Relations Department, Government of Andhra Pradesh